


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ సోమవారం 14, జులై 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-

# నైపుణ్య'తరం'కావాలి

## రేపు 'ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం'

మానవుడు ఆదిమకాలం నుంచి శ్రమ ద్వారానే తాజాగా ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ దాకా ప్రయాణం సాగిస్తున్నాడు. శ్రమకు ఆలోచనతో, సృజనాత్మకతతో, నైపుణ్యం జోడించడం ద్వారా మాత్రమే ఇంతటి ముందడుగు సాధ్యం అవుతుంది. నేటి పోటీ ప్రపంచంలో రాణించాలన్నా, నిలబడాలన్నా తప్పకుండా స్కిల్స్ ఉండాల్సిందే. ప్రపంచదేశాల్లో ఎక్కడాలేని యువశక్తి మన దేశంలోనే ఉంది. వారికి సరైన నైపుణ్యం కల్పించి, వారి సామర్థ్యాల్ని సద్వినియోగం చేసుకుంటే దేశం అభివృద్ధి చెందుతుంది. పదకొండేండ్లుగా కోట్లాది మంది యువత తమ కలల్ని సాకారం చేసుకోలేక, ఉపాధి లేక నిర్వీర్యంగా ఉన్నారు. ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే అక్కడ యువశక్తిని ఉపయోగించుకుంటేనే సాధ్యం. 'నైపుణ్యం.. నిరంతర సాధన ఫలితం. అది అకస్మాత్తుగా వచ్చేది కాదు..' అంటారు అబ్దుల్ కలాం. చేసే పనిలోనైనా, కెరీర్‌లోనైనా.. వచ్చే మార్పుల్ని గమనిస్తూ.. నైపుణ్యాలను పెంచుకున్నప్పుడే బంగారు భవిష్యత్తు సొంతమవుతుంది. అయితే అలాంటి సాధన చిన్న వయసు నుంచే అలవర్చుకోవాలంటున్నారు నిపుణులు. ఇలా సొంతం చేసుకున్న నైపుణ్యాలే మన తరగని ఆస్తులవుతాయని, అవే ఎలాంటి ప్రతికూల పరిస్థితుల్లోనైనా వ్యక్తిగతంగా, వృత్తిపరంగా మనల్ని ఉన్నతంగా నిలబెడతాయని చెబుతున్నారు. నైపుణ్యాలు గల యువతతోనే అభివృద్ధి సాధ్యమవుతుంది. ఈ నేపథ్యంలో జులై 15వ తేదీన 'ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం' సందర్భంగా కథనం..

ఎడిటర్ డా॥అనిల్ కుమార్

ప్రస్తుతం యువజనుల నైపుణ్యాల మెరుగుదలకు వృత్తి శిక్షణా, ఇంటర్న్‌షిప్, అప్రెంటిస్‌షిప్, ఆన్లైన్ కోర్సులు, వర్క్‌షాపులు, సెమినార్లు, మెంటార్ షిప్, వెబ్‌నార్స్, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనింగ్, లాంగ్వేజెస్ ట్రైనింగ్, కెరియర్ కౌన్సెలింగ్, జీవన నైపుణ్యాలు, క్రీడలు, సృజనాత్మక సాధనాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, క్రిటికల్ థింకింగ్ వంటివి వేదికలుగా ఉన్నాయి. అయితే అవి అందరికీ అందుబాటులో లేకపోవడం లేదా వాటి గురించి ఎక్కువ మందికి ముఖ్యంగా యువతకు తెలియకపోవడం, తెలియజేసే పరిస్థితిలో పాలకులు లేకపోవడం మన దురదృష్టకరం. ఇప్పటికే గ్రామాల్లోకి అన్ని సౌకర్యాలు వస్తున్నప్పటికీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకపోగా–ఉన్న ఉపాధిని ఊడగొట్టే పరిస్థితి నెలకొంది.గ్రామీణ స్థాయి నుంచే బేసిక్ స్కిల్స్ అభివృద్ధికి ప్రత్యేక కృషి జరగాల్సి ఉంది.



# శ్రీఉజ్జయినీ అమ్మవారికి సిఎం రేవంత్ పట్టువస్త్రాల సమర్పణ

- అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన సీఎం
- బోనాలు సమర్పించిన మంత్రి సురేఖ



అక్షర విజేత, హైదరాబాద్:

సికింద్రాబాద్ లష్కర్ బోనాలు జాతర సందర్భంగా శ్రీఉజ్జయినీ మహంకాళి అమ్మవారికి సీఎం రేవంత్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం మంత్రి కొండా సురేఖతో కలిసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఉదయం 11.00 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయానికి చేరుకున్నారు. సీఎంకు ఆలయ మర్యాదాలతో పూర్ణకుంభంతో అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలోకి తీసుకు వెళ్లారు. అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు అనంతరం పట్టు వస్త్రాలను సీఎం రేవంత్ రెడ్డి దంపతులు అందజేశారు. సీఎం వెంట పాల్గొన్న రాష్ట్ర దేవదాయశాఖ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ కూడా అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి కొండా సురేఖకు ఆలయ మర్యాదాలు, పూర్ణకుంభంతో అర్చకులు స్వాగతం పలికారు.

# రైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ట చర్యలు కలెక్టర్

# నిండు కుండల శ్రీశైలం



అక్షర విజేత, హైదరాబాద్:

శ్రీశైలం జలాశయం నిండు కుండల తలపిస్తోంది. ఎగువన ఉన్న జూరాల ప్రాజెక్టు నుంచి 14 గేట్ల ద్వారా నీరు విడుదల కావడంతో కృష్ణానదిలో ఉరకలేసేలా ప్రవాహం పెరిగింది. దీంతో శ్రీశైలం ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరుతోంది. అధికారులు ఒక క్రస్ట్ గేటును 10 అడుగుల మేర పైకి ఎత్తి, దిగువన ఉన్న నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 1.22 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో 1.49 లక్షల క్యూసెక్కులు కాగా, అవుట్‌ఫ్లో 1.22 లక్షల క్యూసెక్కులుగా కొనసాగుతోంది.

# సిఎం దృష్టికి ఖమ్మం జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్య




- వాస్తవాలను ప్రజలకందించాలి
- విలువలు పాటిస్తూ వృత్తి గౌరవాన్ని పెంచుకోవాలి
- పొలం ఉన్న వారు కలం వదిలి
- హలం పట్టి జీవితం మెరుగు పరచుకోండి.
- ఘనంగాటీయూడబ్ల్యూజె (ఐజెయు) నగర కమిటీ మహాసభ.
- రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

# బీహార్‌లో ఇతర దేశస్తుల ఓటర్లను గుర్తించాం




# పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా ప్రభుత్వ పాలన



- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.
- జూలై 14 నాడు నిరుపేదలైన 3లక్షల 29 వేల కుటుంబాలకు రేషన్ కార్డులు జారీ.

# కోట శ్రీనివాసరావు చిరస్మరణీయ సినీ పాత్రలు



అక్షర విజేత, హైదరాబాద్:

తెలుగు చిత్ర పరిశ్రమలో తన నటనతో చెరగని ముద్ర వేశారు కోట శ్రీనివాసరావు. అనేక సినిమాలో విలక్షణమైన పాత్రల్లో తండ్రిగా, తాతగా, రాజకీయ నాయకుడిగా నటించి తెలుగు ప్రజలను నవ్వించారు. విభిన్నమైన సవాళ్లతో కూడిన పాత్రల్లో తన శైలిలో నటించారు. దాదాపు 750కి పైగా చిత్రాలో నటించి మెప్పించారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



# నైపుణ్య'తరం'కావాలి

ప్రస్తుతం మన దేశంలో అందుబాటులో ఉన్న విద్యకు, చేస్తున్న పనికి సంబంధం లేకుండా పోయింది. విద్యకు, నైపుణ్యాలకి, ఉపాధికి అంతరాన్ని తగ్గించాలి. చదువుతో పాటు స్కిల్స్ నేర్చుకోవడం ద్వారా నేటి యువతకు బంగారు భవిష్యత్తు నిర్మించుకోవడానికి మెరుగైన అవకాశాలు ఉన్నాయి.

**మార్పు మంచిదే!**

ప్రస్తుతం మన రోజువారీ జీవితాలే కాదు.. కెరీర్ కూడా టెక్నాలజీతో ముడిపడిపోయిందని చెప్పాలి. ఇక భవిష్యత్తులో ఇది మరెంత అడ్వాన్స్‌డ్‌గా మారనుందో ఊహించగలం. ఈ క్రమంలో టెక్నాలజీలో వస్తోన్న కొత్త పోకడల్ని అవపోసన పట్టడం చాలా ముఖ్యమంటున్నారు నిపుణులు. ఇందుకు మారుతోన్న సాంకేతికతకు అనుగుణంగానే కొత్త కోర్సులు నేర్చుకోవడానికి ఉత్సుకత చూపాలి. ఎలాంటి కొత్త బాధ్యతనైనా అందిపుచ్చుకునే నేర్పును అలవర్చుకోవాలి.

**కమ్యూనికేషన్ ముఖ్యం!**

చాలామందికి నలుగురిలో మాట్లాడాలంటే ఏదో తెలియని బిడియం, భయం ఉంటాయి. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా ఎదగాలనుకునే వారికి ఇవే పెద్ద అవరోధాలుగా మారుతున్నాయంటున్నారు నిపుణులు. మీరు మీ బృందంతోనే కాదు.. ఇతర బృందాలతో సైతం పని/ప్రాజెక్ట్ గురించి మాట్లాడాల్సి రావచ్చు. మీ ఆలోచనల్ని వారితో పంచుకోవాల్సిన అవసరం ఏర్పడచ్చు. ఇలాంటప్పుడు చక్కటి కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాస నైపుణ్యాలు.. వంటివన్నీ ముందు నుంచే అలవర్చుకోవడం మంచిది.

**విశ్లేషించగలగాలి!**

ఇప్పటికే మనుషులు చేసే చాలా పనులు చేయడానికి మెషీన్లు, రోబోలు అందుబాటులోకొచ్చాయి. ఇక వివిధ రంగాల్లో కృత్రిమ మేధ సృష్టిస్తున్న అద్భుతాల గురించి వింటూనే ఉన్నాం. అయితే ప్రస్తుతానికి వాటి పనితీరులో ఇంకా కొన్ని పరిమితులున్నాయి. ఈ క్రమంలో సృజనాత్మకంగా ఆలోచించగలిగే సామర్థ్యం, ఒక సమస్యకు పరిష్కారం కనుక్కొని దాన్ని విశ్లేషించగలిగే నేర్పు.. వంటివి పెంచుకుంటూ, నూతన సాంకేతికతను సమర్థంగా వినియోగించుకోవడానికి ప్రయత్నించాలి. ప్రతి విషయాన్ని సానుకూలంగా ఆలోచించడంతో పాటు అందులోని లోపాల్ని కనిపెట్టగలిగినప్పుడే పరిష్కారం దిశగా విశ్లేషణ చేయగలం. తద్వారా భవిష్యత్తులోనూ మంచి అవకాశాలను అందిపుచ్చుకోగలుగుతాం.

**పోటీని తట్టుకునేలా..!**

ఈరోజుల్లో పోటీ లేని రంగం, కెరీర్ లేదంటే అతిశయోక్తి కాదు. అయితే ఇది భవిష్యత్తులో మరింత తీవ్రంగా ఉండే అవకాశాలున్నాయని చెబుతున్నారు నిపుణులు. అలాగని భయపడిపోతే ముందుకు సాగలేం.. అందుకే ఈ పోటీని తట్టుకొని నిలబడాలంటే.. ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనే నైపుణ్యాన్ని అలవర్చుకోవాలి. ఎంచుకున్న రంగంలో పోటీని అధిగమించడానికి అవసరమైన అన్ని నైపుణ్యాలను సొంతం చేసుకోవాలి. ఎప్పటికప్పుడు మన సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి. ఈ లక్షణాలు ఎలాంటి ప్రతికూల పరిస్థితుల్లోనైనా ముందుకు నడిపించడంతో పాటు.. విజయం సాధించేలా చేస్తాయి.

**యువత కోరుకునేది**

యువతలో ఉన్న నిరుద్యోగాన్ని రూపుమాపడానికి మన రాష్ట్రంలో ఉన్న వనరుల ఆధారంగా చేసుకుని, విద్యార్థులకు ప్రాథమిక దశలోనే స్కిల్స్ నేర్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం యూత్ పాలసీ ప్రకటించాలి. యూత్ పాలసీలో విద్య, వ్యవస్థాపకత ఆవిష్కరణ, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, ఆటలు, సంఘసేవ, సామాజిక న్యాయం, దేశరక్షణ, ఐక్యత, సంక్షేమ పాలన రాజకీయ ప్రోత్సాహం వంటి అంశాలతో కూడిన పాలసీ ప్రకటించాలి. జ్వలించే కాంక్షతో రగిలిపోయే యువతను సరైన దారిలో పెట్టకపోతే సమాజమే పక్కదారి పడుతుంది. మన దేశంలో యువతకు కొదవ లేదు. వారిని ఉపాధి బాట పట్టించకపోతే నేరాలవైపు ఆకర్షితులవుతారనడానికి అనేక ఘటనలు కళ్లముందు కన్పిస్తున్నాయి. కాబట్టి మన దేశ అవసరాలకు తగ్గట్టు యుతకు ఉపాధి అవకాశాలు చూపించడం, అందుకు తగ్గ నైపుణ్యాలు సైతం నేర్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. అదే సమయంలో యువత కూడా ఆ దిశగా ఆలోచించాల్సిన సమయం ఇది.

# నిండు కుండల శ్రీశైలం

కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాల ద్వారా నిరంతరాయంగా విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం నీటిమట్టం 883.30 అడుగులకు చేరుకుంది. అలాగే ప్రాజెక్టు నీటిసామర్థ్యం 215.8070 టీఎంసీలుగా ఉండగా, బుధవారం నాటికి 202.9673 టీఎంసీల వద్ద నిలిచినట్లు అధికారులు వెల్లడించారు. ఎగువ నుంచి వరద ప్రవాహం క్రమంగా తగ్గుతుండటంతో అధికారులు ఒక గేటు ద్వారా మాత్రమే నీటిని విడుదల చేస్తున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెంన విద్యుత్ కేంద్రాల ద్వారా ఉత్పత్తి కొనసాగుతోందని తెలియజేశారు.

# కోట శ్రీనివాసరావు చిరస్మరణీయ సినీ పాత్రలు

'ప్రతిఘటన' విజయశాంతి, చరణ్‌రాజ్‌లతో పాటు కోట శ్రీనివాసరావు జీవితంలోనూ ప్రత్యేక సినిమాగా నిలిచిపోయింది. 'నమస్తే తమ్మీ అంటూ తెలంగాణ యాసతో మినిస్టర్ కాశయ్యగా అదరగొట్టారాయన. 'అహ నా పెళ్లంట' పిసినారి లక్ష్మీపతిగా కోట నటనను ఒక్క మాటలో వర్ణించలేం.కోటశ్రీనివాసరావు, బాబు మోహన్‌లది సూపర్ హిట్ కాంబినేషన్ అనేది తెలిసిందే. వీళ్లు ఇద్దరూ ఉంటే చాలు సినిమా సగం సక్సెస్ అయినట్టే అనేంతగా ఈ జోడి హిట్టయింది. ముత్యాల సుబ్బయ్య తీసిన 'మామగారు'లో ఈ జంట చేసిన కామెడీకి పొట్టచెక్కలయ్యేలా నవ్వారు తెలుగు ప్రేక్షకులు. ఈ చిత్రం విజయం సాధించడంలో వీళ్లిద్దరి కామెడీ కీలక భూమిక పోషించింది. పోతురాజుగా కోట శ్రీనివాసరావు నటన సినిమాకే హైలైట్. ఆ తర్వాత 'ఏవండీ ఆవిడొచ్చింది', 'చిన రాయుడు', 'రాజేంద్రుడు గజేంద్రుడు' ఇలా దాదాపు 50 సినిమాలకు పైగా వీరిద్దరూతెలుగులో దాదాపు 750 చిత్రాలకు పైగా వరకు నటించి తెలుగు నాట చెరిగిపోని ముద్ర వేశారు కోట. ఇతర భాషల్లోనూ నటించి అక్కడా తన ప్రతిభను చాటుకున్నారు. తమిళం, కన్నడం, హిందీ, మలయాళం సినిమాల్లో నటించారాయన. 'సామి' సినిమాతో తమిళంలోకి ఎంట్రీ ఇచ్చిన ఆయన అక్కడ దాదాపు సుమారు 30 చిత్రాల్లో చేశారు.

# బీహార్‌లో ఇతర దేశస్తుల ఓటర్లను గుర్తించాం

## ఎన్నికల కమిషన్ (ఈసీ) ప్రకటించింది

**అక్షర విజేత, హైదరాబాద్:**

బీహార్‌లో పెద్ద సంఖ్యలో నేపాల్, మయన్మార్, బంగ్లాదేశ్‌కి చెందిన వారిని గుర్తించామని ఎన్నికల కమిషన్ (ఈసీ) ఆదివారం ప్రకటించింది. సెప్టెంబర్ 30న ప్రచురించనున్న తుది ఓటర్ల జాబితాలో వారి పేర్లు నమోదు చేశారని తెలిపింది. బీహార్‌లో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా చేపడుతున్న ఇంటింటి సర్వేలో బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ఎ) పెద్ద సంఖ్యలో నేపాల్, బంగ్లాదేశ్, మయన్మార్ దేశీయులను గుర్తించారని ఈసీఐ వర్గాలు తెలిపాయి. ఆగస్ట్ 1 తర్వాత విచారణ చేపడతామని, అయితే సెప్టెంబర్ 30న ప్రచురించే తుది జాబితాలో వారి పేర్లను చేర్చబోమని పేర్కొన్నాయి.

శనివారం సాయంత్రం 6.00 గంటల సమయానికి 100శాతం ముద్రణ పూర్తయిందని, వారి చిరునామాల వద్ద గుర్తించిన ఓటర్లకు ఇఎఫ్‌ల పంపిణీ కూడా పూర్తయిందని తెలిపాయి. శనివారంతో గుర్తింపు 6,32,59,497 లేదా 80.11శాతం దాటిందని, అంటే బీహార్‌లోని ప్రతి ఐదుగురు ఓటర్లలో నలుగురికి ఇఎఫ్‌లు అందించామని పేర్కొన్నాయి. ఈ ప్రక్రియ కోసం రాష్ట్ర వ్యాప్తంగా 243 అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 38 జిల్లా ఎన్నికల అధికారులు (డిఇఒలు), ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఇఆర్ఒలు), 963మంది అసిస్టెంట్ ఇఆర్ఒలు (ఎఇఆర్ఒలు) సహా క్షేత్రస్థాయి బృందాలను సిఇఒ పర్యవేక్షిస్తున్నారని ఇసిఐ పేర్కొంది. బీహార్‌లో ప్రస్తుతం చేపడుతున్న ఎస్ఐఆర్‌లో గందరగోళం నెలకొన్న సంగతి తెలిసిందే. బీహార్‌లో జూన్ 25న ఎస్ఐఆర్ ప్రారంభమైంది. బూత్ లెవల్ అధికారులు ఓటర్లకు ఇచ్చిన గణన ఫారమ్‌లను సమర్పించేందుకు తుదిగడువు జులై 25తో ముగియనుంది. ఆగస్ట్1న ముసాయిదా జాబితా విడుదల కానుంది. ఆధార్, ఇపిఐసి లేదా రేషనన్ కార్డులు కాకుండా రుజువులుగా 11 పత్రాలను సమర్పించాల్సిందిగా ఇసిఐ ఆదేశించింది. అయితే ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ తర్వాత కూడా క్లెయిమ్ వ్యవధిలో డాక్యుమెంట్లను సమర్పించవచ్చని తెలిపింది. బీహార్ ఎస్ఐఆర్‌ని సవాలు చేస్తూ దాఖలైన అనేక పిటిషన్లను విచారించిన సుప్రీంకోర్టు.. ఆధార్, ఇపిఐసి కార్డులు, రేషన్ కార్డులను కూడా రుజువులుగా పరిగణించాలని జులై 10న ఇచ్చిన తీర్పులో ఇసిఐని ఆదేశించింది. జులై 28కి ఈ కేసు విచారణను వాయిదా వేసింది.

# కోట మరణం పట్ల చిరంజీవితో సహా పలువురు సినీ ప్రముఖుల సంతాపం



**అక్షర విజేత, హైదరాబాద్:**

ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు మరణం పట్ల పలువరు సినీ ప్రముఖులు ప్రకటించారు.. ఆయన లేని లోటు ఎవరూ తీర్చలేరంటూ తమ సందేశాలలో పేర్కొన్నారు. కాగా, మెగాస్టార్ చిరంజీవితో సహా పలువురు నటినటులు, సాంకేతిక నిపుణులు కోటా నివాసానికి వెళ్లి ఆయన బౌతికకాయంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు.. కోట బౌతికకాయాన్ని చూసి బాబు మోహన్ బ్రహ్మానందం బోరున విలపించారు

**విభిన ప్రాతకు ఆయన చిరునామా - చిరంజీవి**

లెజెండరీ నటులు, బహుముఖ ప్రజ్ఞాశాలి శ్రీ కోట శ్రీనివాస రావు గారు ఇక లేరనే వార్త నన్ను తీవ్రంగా కలిచివేసింది. 'ప్రాణం ఖరీదు' చిత్రంతో ఆయన, నేను ఒకేసారి సినీ కెరీర్‌ను ప్రారంభించాం. ఆ తర్వాత వందలాది సినిమాల్లో ఎన్నెన్నో విభిన్నమైన పాత్రల్లో నటించి, ప్రతి పాత్రనీ తన విలక్షణమైన, ప్రత్యేక శైలితో అలరించి తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఇటీవలి కాలంలో ఆయన కుటుంబంలో జరిగిన వ్యక్తిగత విషాదం ఆయన్ని మానసికంగా ఎంతగానో కుంగదీసింది. కోట శ్రీనినివాస రావు గారి లాంటి నటుడి లోటు చిత్ర పరిశ్రమకి, సినీ ప్రియులకి ఎన్నటికీ తీరనిది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకి, శ్రేయోభిలాషులకి, అభిమానులకి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

**విభన్న శైలికి ప్రాణ ప్రతిష్ట చేసిన మహానటుడు - ఎన్టీఆర్**

కోట శ్రీనివాసరావు గారు ఆ పేరే చాలు. ఎనలేని నటనా చాతుర్యం. ప్రతి పాత్రలో తనదైన శైలిలో ప్రాణం పోసిన మహానటుడు ఆయన. నా సినీ ప్రయాణంలో ఆయనతో నటించిన, పంచుకున్న క్షణాలు ఎప్పటికీ చిరస్మరణీయం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు, ఆత్మీయులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

**వెలకట్టలేని నటన ఆయనది - రామ్‌గోపాల్ వర్మ**

సినీ రంగంలో ఉన్న అతి కొద్దిమంది గొప్ప నటుల్లో కోట శ్రీనివాసరావు ఒకరనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆయన నటనతో నా సినిమాలు 'శివ', 'గాయం', 'మనీ', 'సర్కార్', 'రక్త చరిత్ర' మరింత ప్రభావవంతంగా వచ్చాయి. అది వెలకట్టలేనిది. కోట శ్రీనివాసరావు గారు మీరు ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయి ఉండవచ్చు కానీ, మీ పాత్రలు బతికే ఉంటాయి.

**ఆయనే స్ఫూర్తి - రవితేజ**

కోట శ్రీనివాసరావును చూస్తూ, ఆరాధిస్తూ.. ఆయన్నుంచి నేర్చుకుంటూ పెరిగాను. ఆయన నా కుటుంబంలో వ్యక్తిలాంటి వారు. ఆయనతో కలిసి పని చేసిన క్షణాలు నాకు తీపి జ్ఞాపకాలు. కోట శ్రీనివాసరావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను.

**కోట ఓ అద్భుత కళాకారుడు - రాజమౌళి**

కోట శ్రీనివాసరావు గారి మరణ వార్త విని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాను. ఆయన ఒక అద్భుతమైన కళాకారుడు, ప్రతీ పాత్రకు ప్రాణం పోసిన గొప్ప నటుడు. తెరపై ఆయన ఉనికి నిజంగా ఎప్పటికీ భర్తీ చేయలేనిది. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి. ఓం శాంతి.

**ఇతర నటులకు ఆయన స్ఫూర్తి ప్రదాత - ప్రకాష్ రాజ్ ..**

కోట మృతిపై విలక్షణ నటుడు ప్రకాష్ రాజ్ తన సంతాపం తెలియజేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోట గారి సినిమాలు చూసి చాలా స్ఫూర్తి పొందానని, ఎన్నో సినిమాల్లో కలిసి నటించామని ఆయన ఎంతో విశిష్ఠ మైన వ్యక్తి అని.. అందరికీ నచ్చుడు.. ఎవరిని మెప్పించటానికి ప్రయత్నం చేయడని, ఆయనది ఒక ప్రజెన్స్ అని.. తన మాటల్లో ఓ వ్యంగ్యం ఉండేది అన్నారు.

# సిఎం దృష్టికి ఖమ్మం జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్య




**అక్షర విజేత ఖమ్మం:**

ఖమ్మం జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. టియూడబ్ల్యూజె(ఐజెయు) ఖమ్మం నగర మహాసభ జెడ్పీ సమావేశ మందిరంలో ఆదివారం నగర అధ్యక్షులు మైసా పాపారావు అధ్యక్షతన జరిగింది.

ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలకు భంగం కలింగించకుండా చూసే బాధ్యత జర్నలిస్టులకుందన్నారు. వాస్తవాలను ప్రజలకందించి వృత్తిని విలువను పెంపొందించుకోవాలన్నారు.తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో జర్నలిస్టులతో తనకెంతో అనుబంధం ఉందన్నారు. వారి సమస్యలు తెలుసని తప్పకుండా ఖమ్మం జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సమస్య పరిష్కారానికి ఇప్పటికే కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కలెక్టర్ ఇచ్చిన నివేదిక ఆధారంగా సిఎంను కలిసి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

పొలం ఉన్న వారు కలం వదిలి హలం పట్టి జీవితం మెరుగు పరచుకోవాలని తుమ్మల హితవు పలికారు. హెల్త్‌కార్డులు, అక్రిడేషన్లు, పెన్షన్లు తదితర సమస్యలపై రాష్ట్రస్థాయిలో చర్చిస్తామన్నారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఐజెయును అభినందించారు.

**ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకంలో జర్నలిస్టులను చేర్చండి : రాం నారాయణ**

ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకంలో జర్నలిస్టులను కూడా చేర్చాలని టియూడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ కోరారు. నగర మహాసభలో ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పుకు, ఖమ్మం ఇళ్లస్థలాల జీఓకు సంబంధం లేదన్నారు. హెల్త్‌కార్డులు పని చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.వెంటనే అక్రిడేషన్లు ఇవ్వాలని, జర్నలిస్టులపై జరిగే దాడులను నియంత్రించాలని కోరారు. ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, టియూడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సామినేని మురారి, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, కోశాధికారి శివానంద, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి కనకం సైదులు, సీనియర్ జర్నలిస్టు నలజాల వెంకట్రావ్, కెమెరామెన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆలస్యం అప్పారావు, ఫొటో జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కమతం శ్రీనివాస్, డెస్క్ జర్నలిస్టు అధ్యక్షులు కొమ్మినేని ప్రసాదరావు, సీనియర్ జర్నలిస్టులు భూపాల్, మహేందర్, మెహియుద్దీన్, నామా పురుషోత్తం, పసుపులేటి సత్యనారాయణ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ గీతాపాలాపనతో మహాసభ ప్రారంభమైంది. ఇటీవల కాలంలో అశువులు బాసిన జర్నలిస్టులకు సంతాప తీర్మానం కనకం సైదులు ప్రవేశపెట్టగా మహాసభ 2 నిమిషాలు మౌనం పాటించి నివాళు లర్పించింది. నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్ అతిధులను వేదికపైకి ఆహ్వానించారు.

**పలు సమస్యలపై మంత్రి తుమ్మలకు వినతి**

మహాసభలో మంత్రి తుమ్మలకు జర్నలిస్టుల సమస్యలపై టియూడబ్ల్యూజె(ఐజెయు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు వినతి పత్రం అందచేశారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ జర్నలిస్టుల ఇళ్లస్థలాల నిమిత్తం గత ప్రభుత్వం కేటాయించిన భూమిని స్తంభాద్రి జర్నలిస్ట్స్ హౌజింగ్ సొసైటీకి అప్పగించాలని వినతిపత్రంలో కోరారు. అలాగే హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా మీడియా పిఆర్ఓ లేదా లైజనింగ్ ఆఫీసర్‌ను నియమించాలని కోరుతూ వినతిపత్రం అందచేశారు.

**ఖమ్మం నగర కమిటీ ఎన్నిక**

టియూడబ్ల్యూజె(ఐజెయు) ఖమ్మం నగర కమిటీని మహాసభలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చెరుకుపల్లి శ్రీనివాసరావు(సూర్య), ప్రధాన కార్యదర్శిగా జనర్దనాచారి(నవభూమి), కోశాధికారిగా ఏలూరు వేణుగోపాల్(న్యూస్‌బూమ్) ఎన్నికయ్యారు.

**ఖమ్మం ప్రెస్‌క్లబ్ కమిటీ ఎన్నిక**

టియూడబ్ల్యూజె(ఐజెయు) అనుబంధమైన ఖమ్మం ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని మహాసభలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నామా పురుషోత్తం(మనం), ప్రధాన కార్యదర్శిగా శీలం శ్రీనివాస్(నమస్తే తెలంగాణ), కోశాధికారిగా కళ్యాణ్ చక్రవర్తి(ముద్ర) ఎన్నికయ్యారు.

**ఎలక్ట్రానిక్ మీడియా నగర కమిటీ ఎన్నిక**

ఎలక్ట్రానిక్ మీడియా నగర కమిటీని మహాసభలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుండ్ల రాంబాబు(10 టివి), ప్రధాన కార్యదర్శిగా కారుమంచి శ్రీనివాస్(సాక్షి టివి), కోశాధికారి వందనపు ఉమేష్(స్టూడియో ఎన్) ఎన్నికయ్యారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



## ఇబ్రహీంపట్నం మండల తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ ఎన్నిక

ఇబ్రహీంపట్నం మండల నూతన అధ్యక్షులుగా పొట్ల చెరువు శివకృష్ణ.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం భువనగిరి, ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు గుమ్మడి అంజి రెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీ వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మెట్టు దామోదర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే నీతి, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ కలిగినటువంటి పార్టీ అని కొనియాడారు. జక్కరామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. టీడీపీ ఇబ్రహీంపట్నం మండల నూతన అధ్యక్షులుగా పొట్ల చెరువు శివకృష్ణ, ఉపాధ్యక్షుడిగా పంది నరసింహ, కార్యనిర్వాహక కార్యదర్శిగా దాసు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఏర్పుల నరేష్, ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పొట్ట శంకర్, హరిశంకర్, పొప్పల అంజయ్య, రాకేష్, శంకర్, కప్పరి అంజయ్య, జంపాల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆది పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న అందెల శ్రీరాములు యాదవ్



అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని నాదర్గుల్ గ్రామంలో కాసు బాగ్ రైతులు నిర్వహించినటువంటి ఆది పోచమ్మ తల్లి, బోనాల ఉత్సవానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు, హాజరై గ్రామస్తులు, రైతులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్పొరేషన్ లోని మల్లికార్జున నగర్ లో నిర్వహించినటువంటి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు, మాట్లాడుతూ ఆ శక్తి స్వరూపిణి కరుణాకటాక్షం మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరిపై ప్రసరించాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పోరెడ్డి జగన్ మోహన్ రెడ్డి, మంత్రి మహేష్, తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ బిజెపి అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్, మర్రి ప్రభాకర్ రెడ్డి, శశిధర్ రావు, రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు చింతల రాఘవేందర్ ముదిరాజ్, పోరెడ్డి నితిన్ రెడ్డి, సామ నిషికాంత్ రెడ్డి, మనీష్ ముదిరాజ్, జెడి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## సెంచరీ హై స్కూల్ 2003, ఎస్ఎస్సి బ్యాచ్ మేట్స్ ఆత్మీయ సమ్మేళనం

అక్షర విజేత ఖమ్మం:ః-

సెంచరీ హై స్కూల్ లో 2003 లో 10%ష్ర% క్లాస్ అభ్యసించిన స్టూడెంట్స్ ఈ రోజు శ్రీ శ్రీ శ్రీ హోటల్ లో ఆత్మీయసమ్మేళనం నిర్వ హించారు. ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాలుగొని కార్యక్రమాన్ని విజవంతం చేసారు. టీచర్స్ మాట్లాడుతూ వారి విద్యార్థులుతో ఉన్న తీపి జ్ఞా పకాలు మరియు స్కూల్ సాధించిన విజయాలు నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమం లో డి వి ఎస్ ప్రభాకర్, కరెస్పాండంట్ , సెంచరీ హై స్కూల్, టీవీ అప్పా రావు, కరెస్పాండంట్ , గీతాంజలి పబ్లిక్ స్కూల్, మరియు ఒకపుడు ప్రిన్సిపాల్ సెంచరీ హై స్కూల్ , వెంకటేశ్వర్ రావు, సోషల్ టీచర్, అట్లూరి రమణ, తెలుగు టీచర్, లతీఫ్ పాషా, సైన్స్ టీచర్, సుధా రాణి, సైన్స్ టీచర్, మొహమ్మద్ అబ్దుల్ పాషా, హిందీ టీచర్, వీణధరి, ఇంగ్లీష్ టీచర్, వీరబద్రం, ఇంచార్జి లు పాల్గొన్నారు.



## కనకదుర్గ ఆలయంలో ఆషాడ మాస బోనాలు సమర్పించిన తోట కుటుంబం





అక్షర విజేత ఖమ్మం 3టౌన్:

స్థానిక 47వ డివిజన్లో ఉన్న కనకదుర్గ ఆలయంలో ఆషాడ బోనాలు సమర్పించే దిశగా ఈరోజు 46,47 48వ డివిజన్ లో ని ప్రజలు అందరూ కలిసి 48 డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు వార్ల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు జరిపించి ఇంటి నుంచి బోనాలు ఎత్తుకొని డప్పు మేళాలతో, ఊరేగింపుగా వందలాది మందిరితో ఆ అమ్మవారీ కనకదుర్గమ్మ ఆలయంలో బోనాలు సమర్పించడం జరిగింది.

ఈ పండుగ సంబరాలను ఉద్దేశించి మాట్లాడుతూ అమ్మవారి కృపాకటాక్షములు మాకు, కుటుంబ సమానులైన మా డివిజన్ ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని అమ్మవారి ఆశీస్సులతో మేము చల్లగా ఉండాలని



కోరడం జరిగింది. అదేవిధంగా తెలంగాణలో ఉన్న ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని ఈ సందర్భంగా వారు కోరినారు. ఈ కార్యక్రమంలో47 డివిజన్ కార్పొరేటర్ మాటేటి నాగేశ్వరరావు, మాటేటి కిరణ్, మరియు తోట రమేష్ కుమార్, డాక్టర్ లక్ష్మణ్ కుమార్, నిమ్మల నవీన్, ఆకుల సత్యం, మల్లెల నాగేశ్వరరావు, మట్టి కిరణ్, నడిగుప్పుల సత్యనారాయణ, నాగేశ్వరరావు, బింగి రవి, రాము, వీరేశం, మాస్ మహేష్, వీరేందర్. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ బోనాల పండుగలో పాల్గొన్న ప్రజలందరికీ తోట గోవిందమ్మ రామారావు దంపతులు ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు.

## ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులు నిరంతర పోరు

- -సీపీఐ 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేద్దాం..
- -మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ..
- -జీ. దామోదర్ రెడ్డి,సీపీఐరాష్ట్ర సమితి సభ్యులు..



అక్షర విజేత,ఉప్పల్ కాప్రా:

మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని ప్రజా సమస్యలపై నిత్యం కమ్యూనిస్టులు నిరంతర పోరు సల్పిస్తారని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర సమితి సభ్యులు జీ. దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. కుత్బుల్లాపూర్ మండలం, గాజులరామారం లో జరగనున్న సీపీఐ4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ బైక్ ర్యాలీని ఈసీఐఎల్ లోని సీపీఐ కార్యాలయం నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ నుండి కుషాయిగూడ,హెచ్ బీ కాలనీ, మల్లాపూర్, నాచారం, హబ్సిగూడ, ఉప్పల్, చిలుకానగర్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఉప్పల్ చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జీ. దామోదర్ రెడ్డిలి మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ లో ఆగస్టు 19-22 వరకు జరగనున్న సీపీఐ 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. మహాసభల జయప్రదానికి కరపత్రాలను పంచుతూ ప్రజలను మమేకం చేయాలని తద్వారా విరివిగా విరాళాలను సేకరించాలని కోరారు. స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి వరకు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నది కమ్యూనిస్టు పార్టీలే వారు స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను అమలు చేయడంలో విఫలం చెందారన్నారు. ఇప్పటికీ నియంతృత్వ పోకడలు, అవినీతి మితిమీరిందని అన్నారు. ధరలు నియంత్రించడం లో కేంద్రం ఘోరంగా విఫలమైందన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఉపన్యాసాలు ఇస్తున్నారే కానీ కొత్త ఉద్యోగాలు ఇవ్వడం లేదన్నారు. గవర్నర్ ల వ్యవస్థ తో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని విమర్శించారు. స్వతంత్ర వ్యవస్థలను కేంద్రం తన గుప్పిట్లో పెట్టుకుని రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. మహాసభల విజయవంతానికి ప్రతి ఒక్క కార్యకర్త , నాయకులు పోటీ పడి పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి టి. సత్య ప్రసాద్, మండల కార్యవర్గ సభ్యులు సబ్బు రాజమౌళి, ఎల్లయ్య, జోషి కుమార్, ఏఐవైఎఫ్ నేతలు గిరిబాబు,విశాల్, దుర్గాప్రసాద్, శేఖర్, విజయ్, సంజయ్, హరికృష్ణ, ఏఐఎస్ఎఫ్ నేతలు అజీమ్ పాషా, మహేష్,రాజు, సమీర్, నదీమ్, జస్వంత్, షాబాజ్, ఆనంద్ పాల్గొన్నారు.

## పాఠ్యాంశాలలో 'యోగ 'విద్యను ప్రవేశపెట్టాలి

తెలంగాణ యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరికంటి వెంకట్.

అక్షర విజేత ఖమ్మం:ః-

కేజీ టు పీజీ విద్య బోధనలు యోగవిద్యను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలని తెలంగాణ యోగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరికంటి వెంకట్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఓ ప్రైవేట్ కళాశాలలో ఏర్పాటుచేసిన తెలంగాణ యోగా సంఘం ద్వితీయ రాష్ట్ర మహాసభ లలో ఆయన ప్రసంగించారు. సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే యోగ ఎంతో ప్రాధాన్యత కూడిందని ఆయన వివరించారు. యోగమంత్రిత్వ శాఖ , యోగా కార్పోరేషన్ ఏర్పాటుచేసి యోగ సేవకులను గుర్తించి వారికి గౌరవ వేతనం ఇవ్వాలని ఆయన సూచించారు . చట్టసభల్లో యోగా ప్రతినిధులను గ్రామస్థాయి నుంచి జిల్లా నియోజకవర్గ స్థాయిలో నియమించాలని ఆయన సూచించారు. ఈ అంశాలనే మహాసభలో తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదించారు. ద్వితీయ మహాసభలు సందర్భంగా నూతన రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో యోగా చార్య యోగ పరివార్ యోగా శిక్ష అవార్డులను యోగా గురువులకు అందజేశారు. యోగ సాధకులు యోగా ప్రదర్శనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో కేజీ టు పీజీ పాఠ్యాంశ సంచిక ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోమాకుల సీతారాములు, పంజాల ఐలయ్య, వంజాకుల లక్ష్మీనారాయణ, యోగ మాస్టర్ వరలక్ష్మి సిహెచ్ కల్పన యోగ మాస్టర్ రమేష్ అశ్వక్ ఆర్యా, పిళె , హారిక లక్ష్మణ్ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



అక్షర విజేత ఇల్లంతకుంట:

బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి

పార్లమెంట్ సభ్యులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలానికి 1 కోటి 30 లక్షల రూపాయలు నిధులను కేటాయించారు. అందులో భాగంగా అదివారం పెద్దలింగాపూర్ గ్రామంలో 5 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి బిజెపి నాయకులు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్, అమ్ముల అశోక్ యాదవ్, పయ్యావుల బాలయ్య యాదవ్,కొలనూరి ముత్తక్క, కారేద రమణారెడ్డి, తుమ్మనపల్లి కమలాకర్ రావు, పినికాశి అనిల్ కుమార్, కుమ్మరివెని చరణ్ ముదిరాజ్, కేతిరెడ్డి నారాయణరెడ్డి, అరకుటి అనిల్ కుమార్, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# నేటి నుండి పంచకుండాత్మక చండీ కుభేర పాశుపత యాగం




అక్షరవిజేత,పాపన్నపేట

తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్దిని కాంక్షిస్తూ లోకకళ్యాణార్థం దూప దీప నైవేద్య అర్చక రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో పంచకుండాత్మక చండీ కుభేర పాశుపత యాగం కార్యక్రమాలను సోమవారం నుండి బుధవారం వరకు హైదరాబాద్ లోని కాచిగూడ శ్రీ తుల్జాభావాని ధర్మశాలలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు దౌల్తాబాద్ వాసుదేవ శర్మ, మెదక్ జిల్లా దూప దీప నైవేద్యం అర్చక సంఘం అధ్యక్షులు శలాక రాజేశ్వర్ శర్మ, ప్రధానకార్యదర్శి పెమ్మరాజు శ్యామసుందర్ శర్మ, కోశాధికారి శీలంకోట ప్రవీణ్ శర్మ లు తెలిపారు. 14 సోమవారం నుండి16 బుధవారం వరకు త్రయాహ్నిక దీక్షతోధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగములలో అభివృద్ధి చెందాలని భగవంతుడిని ప్రార్థిస్తూపంచకుండాత్మక చండీ, కుబేర పాశుపత మహా యాగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సోమవారము ఉదయం 9 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచనము, స్వస్తి వచనం, పంచగవ్యప్రాసన, రక్షాబంధనం, ఋత్విక్ వరణం. దీక్షాధారణ ఉదయం 11 లకు అఖండ దీపారాధన, శాల సంస్కారం ప్రధాన మండప దేవత ఆరాధన, మూలమంత్ర అనుష్టానం, చండీ పారాయణం, నవగ్రహ జపములు,సాయంత్రం 4 గంటలకు అగ్ని మథన, హెూమ కుండ సంస్కారం, ప్రధాన మంటప దేవత హెూమములు, సహస్రనామ పుష్పార్చన, నీరాజన మంత్ర పుష్పము, చతుర్వేద ఆశీర్వచనము, తీర్థ ప్రసాదాలు అందజేయబడునని తెలిపారు. 15 మంగళవారము ఉదయం 9 గంటలకు గణపతి పూజ, కర్మణ: పుణ్యాహవాచనం, మూల మంత్ర అనుష్టానములు, ప్రధాన మంటప దేవత హెూమములు, నవ గ్రహ హెూమం,ఉదయం 11 గంటలకు రుద్ర, చండీ, కుబేర పాశుపత హెూమం,సాయంత్రం 5 గంటలకు సహస్రనామ పుష్పార్చన, నీరాజన మంత్ర పుష్పము, బహుపరాకులు, చతుర్వేద ఆశీర్వచనము, తీర్థ ప్రసాద వినియోగం ఉంటాయన్నారు.16 ఉదయం 9 గంటలకు గణపతి పూజ, కర్మణ: పుణ్యాహవాచనం, మూల మంత్ర అనుష్టానములు. ప్రధాన మంటప దేవతా హెూమములు,ఉదయం 12 గంటలకు మహా పూర్ణాహుతి, అవభృథం, తెలంగాణ ప్రభుత్వానికి వేద మహాదాశీర్వచనం, పండిత సత్కారం, అన్న ప్రసాద వినియోగం ఉంటుందని వివరించారు. రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులు,తదితరులందరు హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.




# రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



అక్షరవిజేత,పాపన్నపేట

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఆదివారం పాపన్నపేట మండలం పొడిచన్ పల్లి సబ్ స్టేషన్ ను ఆకస్మికంగా పరిశీలించారు.జిల్లాలో విద్యుత్ ఎంత వినియోగం ఉంది, దానికి తగ్గట్లు శాఖ పరంగా తీసుకుంటున్న చర్యల పై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది లేకుండా ప్రణాళిక బద్ధంగా నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.విద్యుత్ సరఫరాలో లోటుపాట్లు తలెత్తినా ఎటువంటి యుద్ధ ప్రాతిపదికన సమస్యను పరిష్కరించడంతోపాటు, మళ్లీ సమస్య పునరావృతం కాకుండా ప్రత్యేక బృందాల ద్వారా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఎలాంటి ఓవర్ లోడ్ లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా కు చర్యలు చేపట్టాలని కలెక్టర్ విద్యుత్ అధికారులకు సూచించారు.జిల్లాలో ఎక్కడ విద్యుత్ అంతరాయం ఏర్పడినా వెంటనే 1912 కు టోల్ ఫ్రీ నెంబర్ కు విద్యుత్ వినియోగదారులు ఫోన్ చేసే విధంగా ప్రజలకు ఈ నెంబర్ తెలిసే విధంగా ప్రచారం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాగారం బండ్లగూడ పరిధిలో పలు కారణాల వలన విద్యుత్అంతరాయం

అక్షర విజేత,కీసర నాగారం:

మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని కొన్ని అనువార్య కారణాల వలన కొన్ని ఫీడర్లలో విద్యుత్ అంతరాయం జరుగు ఈ కింది ప్రాంతాలు 14.07.2025 సోమవారం రోజున ఉదయం అహ్మద్ గూడ ఫీడరు 10:00 నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు మరియు బండ్లగూడ ఫీడర్ మధ్యాహ్నం 2:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగును శ్రీ శాఖల కారణంగా ఈ క్రింది 11 కెవి ఫీడర్లపై ట్రిమ్మింగ్‌వర్క్‌లు, ఎబి స్విచ్ డిస్ఫికేషన్ వర్క్ %ు% 11 కెవి ఫీడర్ నిర్వహణ వర్క్ కింద.సరఫరా ప్రభావిత ప్రాంతాలు:–ఆర్ జీకే, టు బిహెచ్కె , హరిదాస్పల్లి, సింధు వాన్ కాలనీ మరియు గురుకుల్ స్కూల్.బాల్మాగూడ, విరాట్ కాలనీ, ఠాకూర్ కాలనీ, శ్రీ రామ్ నగర్ కాలనీ, మోడీ అపార్ట్‌మెంట్లు, కెవిఆర్ టౌన్‌షిప్, అరుంధోటిటోలోని, ప్రజా సాయి గార్డెన్ రోడ్, రామా కృష్ణ నగర్, సంతోష్ నగర్, ఐసిఓమ్ కంపెనీ, లక్ష్మి నగర్, బలహీనమైన విభాగం కాలనీ గార్డెన్ ఇందిరామ్మ కాలనీ, కెవిఆర్ వాటర్ ప్లాంట్ బ్యాక్ సైడ్, వీఆర్ఆర్ హోమ్స్, పద్మజా ఎన్క్లేవ్, సెయింట్ ఆద్రూ స్కూల్, లక్ష్మి గణపతి కాలనీ, సాయి శ్రీనివాస్ కాలనీ, బాలాజీ నగర్ మరియు పల్లవి ఇంటర్నేషనల్స్కూల్%ు%ఏరియా.విభాగానికిపనిచేస్తుంది.విషయంలో నుండిఏ. రాజేంద్రప్రసాద్అసిస్టెంట్ఇంజనీర్,టీజీఎస్పిడిసిఎల్ నాగారం ఏ.ఈ తెలుపడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల పార్టీ

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్.**
**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం**
**పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం.**





అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం కోటా రిజర్వేషన్ లా రాష్ట్ర కాబినెట్ ఆమోదించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్ గౌడ్, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చిత్రపటాలకు రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపాలిటీ అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, స్వతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు కూడా దేశంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి బడుగు బలహీన వర్గాలను అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ నాయకత్వం కృతనిశ్చయంతో దేశంలో నిగ్రహంగా పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గర్వంగా చెప్పుకోవచ్చు అన్నారు. నేడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రభుత్వం పెంచడం చాలా హర్షించదగ్గ విషయం అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 27 శాతం ఉన్న రిజర్వేషన్ లు కాంగ్రెస్ పార్టీ తమ మ్యానిఫెస్టో లో పెట్టినటువంటి కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ఇచ్చినమాటకు కట్టుబడి సామాజిక న్యాయం కోసం కృషి చేసిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కి బీసీ రిజర్వేషన్ల అంశానికి ముందడుగువేసే అందరిని తట్టి లేపిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ కి, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్, మాజీ జెడ్పిటిసి బింగి దాస్ గౌడ్, గడ్డన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంట గోపాల్ రెడ్డి, హెల్మెట్ వెంకటరెడ్డి, శ్యామల, అర్జున్, ఎరుకలి రవి తదితరులు పాల్గొన్నారు.

# పరకాల పట్టణంలో వార్డు స్థాయి సమావేశం. !







అక్షర విజేత, పరకాల/ హనుమకొండ

పరకాల ఎంఎల్ఏ రేవూరి ఆదేశానుసారం%శీ% జూలై 4వ తారీఖు నాడు హైదరాబాదులో జరిగిన కాంగ్రెస్ పార్టీ గ్రామ, వార్డు స్థాయి సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే , రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ఆదివారం రోజు సాయంత్రం ఒకటో వార్డులో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్, సమన్వయ కమిటీ సభ్యులు మడికొండ సంపత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ప్రతివాడలో కాంగ్రెస్ పార్టీ సమావేశాలు నిర్వహించి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో అన్ని స్థానాలు గెలిపించాలని కోరినారు. కాంగ్రెస్ పార్టీని మరొకసారి అధికారంలోకి తీసుకురావాలని, రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలని, ప్రతి ఒక్క కార్యకర్త సమిష్టిగా పనిచేసి పార్టీ గెలుపుకై కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఎస్సీ రిజర్వేషన్ చట్టబద్ధత, బిసి లకు 42% రిజర్వేషన్ అమలు ఇలాంటి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఓటరుకు,ప్రతి ఒక్కరికీ వివరించాలని, అందరికి పథకాలు అందేలా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఒకటో వార్డులోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు, పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం

**కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్**

అక్షర విజేత మహేశ్వరం



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మాట్లాడుతూ...రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర మొదలుపెట్టి భారత్ జూడో యాత్రలో బీసీలకు 42% ఇస్తామని మాట ఇవ్వడం జరిగింది అలాగే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తెలంగాణలో అమలు చేయడం హర్షం వ్యక్తం.. భావిస్తూ మహేశ్వరం నియోజకవర్గంలో.. మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి,ఆధ్వర్యంలో.. పెద్ద ఎత్తున.. ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం...బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఆర్డినెన్స్ చారిత్రాత్మక నిర్ణయం సమత ప్రకాష్ అన్నారు.కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంది కాబట్టే రిజర్వేషన్లు కల్పించి వారికి సముచిత స్థానం కల్పించిందన్నారు.దేశ చరిత్రలో 42 శాతం రిజర్వేషన్లు బీసీ లకు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు.సామాజిక విప్లవానికి నాంది పలికి చారిత్రాత్మక ఆవిష్కరణ సందర్భంగా బీసీ రిజర్వేషన్ల పట్ల మాకు కితాబు ఇవ్వకపోయినా పరవాలేదు.. కానీ కనీసం హర్షించే (స్పందించే) స్థితిలో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు లేకపోవడం మన దౌర్భాగ్యం అన్నారు.ఎవరు దొంగలు అనేవిషయం తెలంగాణ ప్రజలకు స్పష్టంగా తెలుసన్నారు.కేంద్రంలోని బిజెపికి అన్ని బిల్లులకు వాళ్ళ హయాంలో బిఆర్ఎస్ మద్దతు ప్రకటించిందన్నారు.బీసీల పట్ల బిఆర్ఎస్, బిజెపి పార్టీలకి చిత్త శుద్ధి లేదని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆరోపించారు. ఇచ్చిన మాటకి కట్టుబడి ఉంటుందన్నారు.బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్ పార్టీ మార్క్ అని సమత ప్రకాష్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మానసరోహార్ కాలనీలో కార్పొరేటర్ ముఖాముఖి... కాలనీవాసుల సమస్యలపై స్పందన



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**

ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్‌లోని మానసరోహార్ హైట్స్ ఎంహెచ్–2, ఎంహెచ్–3 కాలనీల్లో ఆదివారం కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తో ముఖాముఖి నిర్వహించారు. గతంలో వర్షాకాలంలో నాళాలు నిండి రోడ్డుపైకి నీరు ప్రవహించడం వల్ల కార్లు కొట్టుకుపోయిన ఘటనల నేపథ్యంలో, కూకట్పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో రూ. 18 కోట్లతో బాక్స్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, స్ట్రీట్ లైట్ల పనులు చేపట్టినందుకు వాసులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కరెంట్ సమస్యలు, స్ట్రీట్ లైట్లు వెలగకపోవడం, డ్రైనేజ్ జాం వంటి సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని నరసింహ యాదవ్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎన్ హెచ్–3 అధ్యక్షులు గోపాల్ మలయాత్ర, వైస్ ప్రెసిడెంట్ నిరంజన్ మిశ్రా, గిల్లియన్ విన్సెంట్, ప్రియాంక యాదవ్, అమిత్ అగర్వాల్, అశు గుప్తా, అజయ్, ఉమా జయదేవ్ పాల్గొన్నారు. ఎంహెచ్–2 నుంచి బీజయ్ సారంగి తదితరులు హాజరయ్యారు.

## ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు మృతి

**మాజీ ఎంపీ నామ సంతాపం.**

**అక్షర విజేత ఖమ్మం:**



తెలుగు సినీ రంగానికి నాలుగు దశాబ్దాలకు పైగా అపూర్వమైన సేవలందించిన ప్రముఖ నటుడు కోటా శ్రీనివాసరావు మృతి తీవ్ర విషాదాన్ని కలిగించిందని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. కోటా శ్రీనివాసరావు తెలుగు ప్రేక్షకుల హృదయాలలో ఎన్నటికీ చెరగని ముద్ర వేసిన నటుడని, తన విలక్షణ నటనతో ప్రతి పాత్రకు ప్రాణం పోసిన ప్రతిభావంతుడన్నారు. ఆయన మరణం తెలుగు చలన చిత్ర పరిశ్రమకు, కళాభిమానులకు, ప్రజలకు తీరని లోటు అని నామ పేర్కొన్నారు. కేవలం నటుడిగానే కాకుండా, ప్రజా ప్రతినిధిగా కూడా కోటా సేవలు అందించారని, విజయవాడ తూర్పు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఆయన చేసిన సేవలు గుర్తు చేశారు. పద్మశ్రీ అవార్డు పొందిన కోటా ఆయన జీవితంలోనూ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని నామ తెలిపారు.

## ఎలిమినేడులో వైభవంగా మహంకాళి బోనాలు.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో ఆదివారం మహంకాళి అమ్మవారి బోనాలు ఘనంగా జరిగాయి. ఊరదేవతకు శివ సత్తుల పూనకాలతో, పోతురాజుల ఆటలతో విన్యాసాలతో డప్పుదరువులతో బోనాల సమర్పించారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులపై అమ్మవారి కృపా కాటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మంచిరెడ్డి మహేందర్ రెడ్డి గ్రామ కురుమ సంఘం అధ్యక్షుడు ఎక్కే మహేందర్, నెట్టు బాలయ్య, ఇక్క చంద్రయ్య, కురుమ సంఘం మాజీ అధ్యక్షుడు కొట్టాముల శ్రీనివాస్, పట్నం బీరప్ప తదితరులు పాల్గొన్నారు.




# రైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ట చర్యలు కలెక్టర్

**రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**
**జిల్లా మొత్తంలో 4675.89 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు**
**జిల్లాలో పుష్కలంగా యూరియా ఇతర ఫెర్టిలైజర్స్**
**ఎరువుల కొరత లేదు**
**వ్యవసాయ సిబ్బందితో ప్రతిరోజు మానిటరింగ్**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**






**అక్షరవిజేత,పాపన్నపేట**

రైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ట చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టర్ పాపన్నపేట మండలం లక్ష్మీనగరం గ్రామంలో ఎరువులు, పురుగు మందుల దుకాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. యూరియా, కాంప్లెక్స్ ఎరువుల నిల్వ, అమ్మకాలు ఈ పాస్ యంత్రంలో నమోదు వివరాలు, దుకాణం, గోదాంలోని ఎరువులు, పురుగు మందుల నిల్వలను పరిశీలించారు. ప్రస్తుతం యూరియా, కాంప్లెక్స్ ఎరువులు, పొటాష్ అందుబాటులో ఉన్నట్లు, యూరియాకు ఎలాంటి ఇబ్బంది లేదని కలెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, జిల్లాలోని అన్ని గ్రామాలకు ప్రణాళిక బద్ధంగా, వివిధ పంట దశల ఆధారంగా రైతులకు సరిపడా యూరియా, ఎరువులు ప్రభుత్వం నుండి అందజేయబడుతోందని అన్నారు. జిల్లా మొత్తంలో 4675.89 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయన్నారు. మండలంలోని వివిధ గ్రామాలను, ఎరువుల విక్రయ కేంద్రాలకు మ్యాపింగ్ చేయాలని, వ్యవసాయ సిబ్బందిని ఆదేశించినారు. ఎరువుల విక్రయ కేంద్రాల నిర్వాహకులు ప్రతిరోజు సమయపాలన పాటించి, వచ్చిన ఎరువులను క్రమ పద్ధతిలో రైతులకు అందించాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హలో దివ్యంగు చలో సిద్ధిపేట్

- దివ్యాంగుల జిల్లా మహాసభను విజయవంతం చేయాలి
- ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఉబ్బాని ఆంజనేయులు
- టీజీడిజేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గూడూరి దుర్గయ్య



**అక్షర విజేత గజ్వేల్ :**

వి హెచ్ పి ఎస్, టిజిడిజేఏసీ వివిధ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 16 న హలో దివ్యాంగు.. చలో సిద్ధిపేట్ దివ్యాంగుల జిల్లా మహాసభ కు ముఖ్యఅతిథిగా దివ్యాంగుల ఆత్మబంధువుడు విహెచ్పిఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రావడం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఉబ్బాని ఆంజనేయులు, టీజీడిజేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గూడూరి దుర్గయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్నా గాని దివ్యాంగులకు మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రకారం 4016 పెన్షన్ ను 6016 వరకు, వృద్ధులకు, వితంతువులకు, బీడీ కార్మికులకు 2016 నుండి 4016 వరకు పెన్షన్ పెంచుతామని చెప్పి ఇంతవరకు పెంచకపోవడం చాలా బాధాకరం అని తెలిపారు. ఎన్నో దివ్యాంగుల కుటుంబాలు ఆసరా పెన్షన్ పైన బతుకుతున్నారని తెలిపారు. నేడు సకాలంలో పెన్షన్ పడక ఎంతో ఇబ్బంది పడుతూ వచ్చిన పెన్షన్ కూడా వారి హాస్పిటల్ ఖర్చులకు కూడా సరిపోవటం లేదని చెప్పారు. కొంతమంది దివ్యాంగులు ఒక పూట తింటూ మరో పూట పస్తులు ఉంటూ కాలం గడుపుతున్నారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి దివ్యాంగుల బాధలు కనిపించడం లేదా ? దివ్యాంగులు అంటే ఇంత చిన్న చూపా ? దివ్యాంగులు అంటే వివక్షత ఎందుకో తెలియడం లేదని అన్నారు. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడం లేదు. దివ్యాంగులు మహిళల కంటే అద్మానమా లేక దివ్యాంగుల్లాగా కనపడడం లేదా అని మండిపడ్డారు. దివ్యాంగులకు అంత్యోదయ కార్డ్స్ మంజూరు చేయడం లేదు. దివ్యాంగులకు కూడా రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించారు. ఇలా చెప్పుకుంటూ పోతే వారి బాధలు ఎన్నో ఉన్నాయి. సభ స్థలం కాబట్టి ఈనెల 16న సిద్దిపేట పట్టణ కేంద్రంలో బీజేఆర్స్ చౌరస్తా నుండి కోమటి చెరువు రోడ్డులో ఆర్ఎస్ మెట్రో గార్డెన్ లో చేపట్టబోయే దివ్యాంగుల జిల్లా మహాసభ కు గజ్వేల్ నియోజకవర్గం నుండి దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వృద్ధులు, బీడీ కార్మికులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోశాధికారి బాబు, కనకయ్య, లింగయ్య, నర్సింలు, వెంకటేశం, సుగుణ, రామవ్వ, బాబు, ఎల్లయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**అభినందించిన గణపురం ఫోటోగ్రాఫర్లు**

**అక్షర విజేత ,గణపురం:**



జిల్లా కేంద్రంలో జరిగిన ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఎన్నికల్లో ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక కావడం జరిగింది. ఈ ఎన్నికల్లో 110 ఓట్ల తో అధ్యక్షులుగా రగోతం, ప్రధాన కార్యదర్శిగా కనుకుల శివ, కోశాధికారిగా వెల్దండ రాకేష్, ఎన్నిక కావడం జరిగింది. ఈ నూతన కమిటీని గణపురం హనుమాన్ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ మదర్, మోరే రాజు, కార్యదర్శి ఇంజపెల్లి కిరణ్ పాల్గొని నూతనంగా ఎన్నికైన వారిని అభినందించారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి

**ధారూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

వికారాబాద్ జిల్లా ధరూర్ మండల కేంద్రంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఆదేశాల మేరకు ధరూర్ మండల అధ్యక్షులు పట్లొల్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ బీసీ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు స్థానిక ఎన్నికలలో 42 శాతం బిసి రిజర్వేషన్ ను వెంటనే చట్ట బద్దత కల్పించి స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ బిసిలకు ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ధరూర్ మండలం సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఉప్పు చంద్రమౌళి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు, సీతాగారి లక్ష్మయ్య, ఈడిగి చిన్నయ్య గౌడ్, అంజయ్య, ఈడిగి గోవిందరాజు గౌడ్, మండల నాయకులు పాల్గొన్నారు.

## సేఫ్టీ మోకులపై అవగాహన, పంపిణీ



**అక్షర విజేత, పరకాల నాగారం/హనుమకొండ**

ఆదివారం పరకాల మండలం నాగారం గ్రామం లో గీతా పారిశ్రామిక సొసైటీ అధ్యక్షులు ఏరుకొండ సంతోషం, మార్క శ్రీనివాస్ అధ్యక్షతన కల్లుగీతా కార్మిక సంఘం మండల అధ్యక్షులు మార్క రామన్న గౌడ్ ఆధ్వర్యంలో కాటమయ్య రక్షణ కవచం పై అవగాహన నిర్వహించి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, కాటమయ్య రక్షణ కవచం జిల్లా ఇన్చార్జ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై శిక్షణ ఇచ్చి, కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీతా కార్మికులు ప్రభుత్వం ఇచ్చిన సేఫ్టీమోగులను వినియోగించి ప్రాణాలు కాపాడుకోవాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారులు వరంగల్ జిల్లా కాటమయ్య రక్షణ కవచం జిల్లా ఇన్చార్జ్ తాళ్లపల్లి నరసయ్య గౌడ్, ట్రైనర్స్ మోడెం రాజేందర్ గౌడ్, మోటపోతుల రాజు గౌడ్, గునిగంటి బుచ్చి రాములు గౌడ్, తడక వేణు గౌడ్, పంజాల సాంబరాజు గౌడ్, కొత్తకాండ సదానందం గౌడ్, మచ్చ గురువయ్య గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు నాగపూరి రాజయ్య గౌడ్, పంజాల పరమేశ్వర్ గౌడ్, బీసీ వెల్ఫేర్ అధికారులు స్థానిక గీతా కార్మికులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన మేకల మల్లిబాబు యాదవ్





**అక్షర విజేత కామేపల్లిః-**

కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ ధరావత్ రాంజీ మాతృమూర్తి ధరావత్ గమ్లి, రేపల్లెవాడ గ్రామానికి చెందిన బానోత్ వీరన్న తండ్రిగారైన బానోత్ తావుర్య ఇటీవల వృద్ధాప్య అనారోగ్య కారణాలతో మరణించారు. మాజీ జెడ్పిటిసి, డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ మరణించిన వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారికుమారులు భానోత్ వీరన్న భానోత్ బద్రు బానోత్ బాలాజీ కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. గ్రామాలలోని కొంతమంది అడిగిన ప్రశ్నలకు సమాధానంగా కాంగ్రెస్ పార్టీ అంటే జీవనది లాంటిదని స్వాతంత్రం రాకముందు నుండి ఉన్న పార్టీ అని, మధ్యలో వచ్చిన పార్టీలు ఎలాంటి అభివృద్ధి చేయలేవని, కాంగ్రెస్ పార్టీ మాత్రమే బడుగు బలహీన వర్గాల వారితో పాటు ఇతర వర్గాలకు సైతం శాశ్వతంగా గుర్తుండిపోయే పథకాలను అమలు చేస్తుందని దానిలో భాగంగా ఉచిత విద్యుత్తు, 108, ఫీజు రియంబర్స్మెంట్, రూపాయికి కిలో బియ్యం పథకం, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు గతంలో కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఇచ్చిందని, రాష్ట్రంలో రేపటినుండి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు ఆర్డినెన్స్ తీసుకొచ్చిందని, మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రతి పథకం అమలవుతుంటే చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు ఏం చేయాలో తోచక అనవసర అబాండాలు వేస్తుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, అంబడిపూడి సత్యం, గుగులోతు రవి భూక్య నాగేంద్రబాబు బొమ్మగాని ఉపేందర్, మేకల మల్లికార్జున్, ఉబ్బని నాగార్జున, బోడ రాజేష్ గుగులోత్ గోపి బట్టు నాను, బట్టు ఎన్టీఆర్ బట్టు రాము మరియు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిఐను సన్మానించిన కాంగ్రెస్ యువజన నాయకులు



**అక్షర విజేత బిచ్కుంద**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల నూతన సిఐగా పదవిభాధ్యతలు చేపట్టిన రవికుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్ యువజన నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని, శాంతిభద్రతలు పరిరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజయ్ పటేల్, మాజీ సర్పంచ్ జీవన్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రిజ్వాన్, ముత్యం, జ్ఞానేశ్వర్, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై కనికరం చూపని కరెంట్ అధికారులు!

### విద్యుత్ సరఫరా లేక పంటలు వేసుకోలేకపోతున్న రత్నాపూర్ రైతులు!!

**అక్షర విజేత ,శివంపేట.**

దేశానికి అన్నం పెట్టె రైతన్ననే శివ్వంపేట మండల కరెంట్ అధికారులు ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు.. కాయ, కష్టం చేసుకుని కుటుంబాలను పోషించుకుంటున్న అన్నదాతలను మండల విద్యుత్ అధికారులు ఆగమాగం చేస్తున్నారు.పంటలు సాగు చేసుకుందామంటే కరెంట్ అధికారులు కనికరం చూపించడం లేదని, విద్యుత్ ట్రాన్స్ పార్మర్ కు కనెక్షన్ ఇవ్వకుండా కరెంట్ అధికారులు తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ట్రాన్స్ పార్మర్ వద్ద రైతులు ఆందోళన చేపట్టిన సంఘటన మండలంలోని రత్నాపూర్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. రైతులు తెలిపిన వివరాల ప్రకారం..గత ఐదు సంవత్సరాల క్రితం రత్నాపూర్ గ్రామానికి చెందిన బొగ్గుల విఠల్, బొగ్గుల గోపాల్, గోపాల మల్లయ్య తమ వ్యవసాయ పొలానికి బోరు మోటార్ల వినియోగం కోసం విద్యుత్ ట్రాన్స్ పార్మర్ గురించి డీడీలు కట్టారు.మూడు డీడీల ప్రకారం అధికారులు రత్నాపూర్ శివారు బాట మీద పొలంలో కరెంట్ ట్రాన్స్ పార్మర్ ను ఏర్పాటు చేసి కనెక్షన్ ఇచ్చి విద్యుత్ సరఫరాను అందజేశారు. కాని అక్కడ ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ పార్మర్ వల్ల పొలంలోకి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని భావించిన రైతులు ట్రాన్స్ పార్మర్ ను అక్కడి నుండి కొంత దూరానికి తరలించారు.ఇదే రైతులు చేసిన పెద్ద తప్పుగా విద్యుత్ అధికారులు భావించి గత యాసంగి పంట నుండి ట్రాన్స్ పార్మర్ కు కనెక్షన్ ఇవ్వకుండా నిలుపుదల చేశారని, ఇప్పుడు వానాకాలం పంటకు కనీసం వరి తుకం కూడ పోసుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కరెంట్ అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన కనికరించడం లేదని రైతులు వాపోయారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, రత్నాపూర్



బంజ నాగయ్య పొలం దగ్గర, బాట మీద పొలంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ పార్మర్ కు విద్యుత్ కనెక్షన్ ఇప్పించాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

## పెన్షనర్ల బకాయిలు త్వరలోనే చెల్లింపు

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**అక్షర విజేత ఖమ్మంః-**

మార్చి 2024 నుండి ఉద్యోగవిరమణ చేసిన పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన చెల్లింపుల ప్రక్రియ ప్రారంభమైనదని, త్వరలోనే పెన్షనర్లకు ప్రభుత్వ చెల్లింపుల సమస్య పరిష్కారమౌతుందని మంత్రి తుమ్మలనాగేశ్వరరావు భరోసా ఇచ్చారు.రాష్ట్ర వ్యాపితంగా2024 నుండి ఉద్యోగ విరమణ చేస్తున్న పెన్షనర్ల బకాయిల గురించి ఆదివారం నాడు ఎస్జీపిఏటి జిల్లా కమిటీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కు విజ్ఞాపన అందించగా మంత్రి స్పందించి, ఇది రాష్ట్ర వ్యాపిత సమస్య అని,పెన్షనర్ల సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో పరిష్కారానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.మంత్రి తుమ్మల నాగేశ్వరావు ను కలసిన వారిలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జీపీఏటి) ఖమ్మం జిల్లా యూనిట్ అధ్యక్షులు పరిశపుల్లయ్య, ప్రధాన కార్యదర్శి రాయలరవికుమార్ నేతృత్వంలో వీరభద్రరావు, మేరిఏసుపాదం, రహీముద్దీన్, నారాయణ, ప్రసాదరావు, నాగరాజు, నాగప్రసాద్, హమీద్, భాస్కరాచారి,కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## పాడిచన్ పల్లి ప్రాథమికఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్




**అక్షరవిజేత,పాపన్నపేట**

పాపన్నపేట మండలం పొడిచన్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆదివారం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు.పీహెచ్ సీలోని హాజరు పట్టికను తెప్పించుకుని పరిశీలించారు. ప్రతి రోజు ఇన్ పేషెంట్లు, అవుట్ పేషెంట్లు ఎంత మంది వస్తున్నారని, మందులు అందుబాటులో ఉన్నాయా, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. నిరంతరం వైద్యసేవలు అందుతున్నాయని రోగులు చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.వైద్యసిబ్బందిని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఫిరోజ్గూడ బొడ్రాయి బోనాల పండుగలో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ సందడి



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**

కూకట్పల్లి నియోజకవర్గంలోని ఫిరోజ్గూడలో బొడ్రాయి బోనాల పండుగ ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. ఈ వేడుకల్లో ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదం పొందారు. బోనాల సందర్భంగా స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి బోనాలు సమర్పిస్తూ ప్రజలు తమ భక్తిని చాటుకున్నారు. ప్రజల సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా ఇటువంటి పండుగలను పురోగమిస్తూ, సామాజిక సమైక్యతకు వీలుగా ఉండేలా చూస్తామని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎడ్ల కవిత, ఎడ్ల ప్రభాకర్, ఎడ్ల రాజు, భాషయ్య, మల్లారెడ్డి, సురేష్, మహేష్, మనోజ్, సూరి, గడ్డం కృష్ణ యాదవ్, లచ్చ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై బోనాల వేడుకలను మరింత భక్తిశ్రద్ధలతో జరిపారు.

## బోనాల సందర్బంగా అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**

ఆషాఢ బోనాల సందర్భంగా ఆదివారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ కంటోన్మెంట్ నియోజకవర్గం మోండా డివిజన్ లోని డొక్కాలమ్మ తల్లి ,గాలి పోచమ్మ తల్లి,కుమ్మరి గూడ ముత్యాలమ్మ తల్లి,2%అం% బజార్ ముత్యాలమ్మ తల్లి,పీనుగుల మల్లన్న టెంపుల్,రెజిమెంటల్ బజార్ గండి మైసమ్మ,జోలేశ్వరి టెంపుల్,తుల్కంతమ్మ తల్లి,ఆలయాలలో అమ్మవార్లను దర్శించుకుని, వేద పండితుల ఆశీర్వచనం అందుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి బోనాలు ప్రతీక అని, మహిళలందరూ అమ్మవార్లకు అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పిస్తారని, భావితరాలు కూడా ఇదే సంస్కృతిని ముందుకు తీసుకువెళ్లాలని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బోనాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తుందని, దేవాలయాలకు ఆర్థిక సహాయం కూడా చేసి బోనాలను అత్యంత ఆనందమయంగా నిర్వహించుకునేందుకు సహకరిస్తుందని, దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని, తెలంగాణ రాష్ట్రం లోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## ఏఐసిటియు ఆధ్వర్యంలో బోయినపల్లి బోనాల ఉత్సవం



అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:

కంటోన్మెంట్ నియోజకవర్గం బోయినపల్లి మార్కెట్లో బోనాల వేడుకలు ఆర్భాటంగా నిర్వహించారు. ఏఐసిటియు కార్మికులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బోనాల కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మార్కెట్లో కొలువైన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. బోనాల వేడుకల సందర్భంగా మార్కెట్ ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొన్నది. కార్మికులు వారి కుటుంబ సభ్యులు తరలి రావడంతో మార్కెట్ ప్రాంగణం లో బోనాల ఆర్భాటం కనిపించింది. తెలంగాణ రాష్ట్రంలో బోనాల వేడుకలు అంటేనే సందడి, సాంప్రదాయం. ఈ వేడుకల్లో కార్మికులు వారి కుటుంబ సభ్యులు స్థానిక మార్కెట్ చైర్మన్ వైస్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## బిచ్కుంద నూతన సీఐగా రవి కుమార్ పదవి బాధ్యతలు స్వీకరణ

శాంతి భద్రతలను కాపాడేందుకు పకడ్బందీగా పని చేస్తా





అక్షర విజేత బిచ్కుంద

కామారెడ్డి జిల్లా బిచ్కుంద నూతన సీఐగా రవికుమార్ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సీఐ నరేష్ హైదరాబాద్ లోని ఐజి కార్యాలయానికి వెళ్లగా, వరంగల్ టౌన్ లో విధులు నిర్వహించిన రవికుమార్ బదిలీపై బిచ్కుంద సర్కిల్ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పకడ్బందీగా పెట్రోల్ నిర్వహించి శాంతి భద్రతలను కాపాడేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజలందరూ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ అధికారులకు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. శాంతి భద్రతను పరిరక్షణలో రాజీ లేకుండా పని చేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సాధిస్తామన్నారు.

## మహంకాళి బోనాల మహోత్సవంలో పాల్గొన్న దేప భాస్కర్ రెడ్డి



అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్ పేట్ గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా బీరప్పఅక్క మహంకాళి,శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు %ు% టీపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, ఏఎంసీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, శివ గంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్,ఒగ్గు శంకర్, అంద్య నాయక్,గల్ల శ్రీకాంత్, శ్రీను, బాలయ్య, ప్రసాద్, యాదగిరి ,జయంత్, తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా ప్రభుత్వ పాలన

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.
- జులై 14 నాడు నిరుపేదలైన 3 లక్షల 29 వేల కుటుంబాలకు రేషన్ కార్డులు జారీ.
- నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి, కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి.



అక్షర విజేత ఖమ్మం:-

పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, నేలకొండపల్లి మండలంలో ఆదివారం పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.సుర్దేపల్లి నుండి బోదులబండ వరకు 2 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కోనాయిగూడెం ఎస్సీ కాలనీలో 21 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, మంగాపురం తండా నుండి నాచేపల్లి బాజాపురం రోడ్డు వరకు 4 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సుర్దేపల్లి గ్రామంలో సుర్దేపల్లి నుంచి బోదులబండ వరకు 2 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న 2 కిలోమీటర్ల బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. సుర్దేపల్లి నుంచి కృష్ణాపురం వరకు ఉన్న హై లెవెల్ వంతెనకు అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి 35 లక్షలు మంజూరు చేసుకున్నామని, గ్రామంలో ప్రతి ఇంటి ముందు సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఇందిరమ్మ ప్రభుత్వం పూర్తి చేసిందని అన్నారు. కోనాయిగూడెం గ్రామంలో 21 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, ఇప్పటి వరకు 36 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు పూర్తి చేశామని అన్నారు. కోనాయిగూడెం నుంచి ఆచార్లగూడెం రోడ్డు మరమ్మత్తు పనులకు కోటి 55 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా కొనసాగిస్తుందని అన్నారు. గత పాలకులు అమలు చేసిన మంచి పథకాలను కొనసాగిస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. పేద ప్రజలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.జులై 14 నుండి నిరుపేదలకు తెల్ల రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల 29 వేల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులు జారీ చేయనుందని అన్నారు. 22 వేల 500 కోట్లతో ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కల కోసం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతలో మంజూరు చేసిందని అన్నారు. ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉంటుందని, నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని అన్నారు.సుర్దేపల్లి గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, ఇక్కడ మరిన్ని ఇండ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించిందని మంత్రి తెలిపారు.రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల నుంచి 12 వేల రూపాయలకు పెంచి, 9 రోజులలో 9 వేల కోట్లను జమ చేశామని అన్నారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నాగార్జున సాగర్ కు ముందుగానే వరద వస్తుందని, సంబంధిత ఆ యొక్క రైతులకు సాగునీరు విడుదల చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. అర్హులైన పేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని, మొదటి విడతలో మంజూరైన లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మాణం పూర్తి చేస్తే ప్రతి సోమవారం ప్రభుత్వం మంత్రి చొరవతో చెల్లింపులు చేస్తుందని అన్నారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఇసుక ఇబ్బంది కాకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలు నియంత్రించేందుకు ప్రతి మండలంలో కమిటీ ఏర్పాటు చేశామని, పేదలు నిర్మించుకునేందుకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ ఎర్రయ్య, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## 15న టీఎన్జీవోల ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

:ప్రతి యేడాది ఆషాడమాసంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే బోనాల ఉత్సవాలు ఈ నెల 15న నిర్వహిస్తున్నట్లు ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ అన్నారు. ఆదివారం టీఎన్జీవో జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాశెట్టి సుమన్ కుమార్ మాట్లాడుతూ టీఎన్జీవో ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాదిరిగా పాత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల శ్రీ శ్రీ శ్రీ నవ దుర్గ మాత ఆలయ ప్రాంగణంలో ఆషాఢ బోనాల ఉత్సవాలు మంగళవారం ఉదయం 11 గం.లకు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా అధికారులు, ఉద్యోగులు, ముఖ్యంగా మహిళా ఉద్యోగ సోదరిమణులు, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు,టీఎన్జీవో అన్ని యూనిట్ శాఖల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, అన్ని శాఖల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు, క్లాస్ ఫోర్ డ్రైవర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యవర్గ బృందం, రిటైర్డ్ ఉద్యోగులు,పెన్షనర్స్ అసోసియేషన్ అధిక సంఖ్యలో హాజరై, బోనాల ఉత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. తదనంతరం ఏర్పాటు చేసిన మహా అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొని ఆ జగదంబ మాత కృపకు పాత్రులై, టీఎన్జీవో ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతి కుంట శేఖర్, జిల్లా సహాధ్యక్షులు చిట్టి నారాయణ రెడ్డి, టీఎన్జీవో కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి దినేష్ బాబు, జిల్లా సంయుక్త కార్యదర్శి జాఫర్ హుస్సేన్, నిజామాబాద్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి తదితరులు ఉన్నారు.

## వర్షాలు సమృద్ధిగా పడాలని రామాలయంలో నిర్వహించనున్న ప్రత్యేక పూజలు

గ్రామోత్సవంగా కప్పతల్లి ఆట



అక్షరవిజేత, గణపురం:

గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో వర్షాలు సమృద్ధిగా పడాలని వరుణ దేవుని పూజ కార్యక్రమం నిర్వహించాలని ఆలయకమిటీ నిర్ణయించింది. ఇందులో భాగంగా 15 7 2025 మంగళవారం ఉదయం 9 గంటలకు రామాలయంలో వరుణ దేవుని పూజా కార్యక్రమం మొదలవుతుందని.వరుణ దేవుని పూజ అనంతరం గ్రామోత్సవంగా కప్పతల్లి ఆటలతో శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి పురవీధులలో ఊరేగింపుగా ప్రజలకు దర్శనం ఇవ్వనున్నారని తెలిపారు. ఈపూజాకార్యక్రమంలో శ్రీరామ భక్తులు, ప్రజలు, రైతులు, మహిళలుపాల్గొనాలనితెలిపారు. ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా పడి పంట దిగుబడి సమృద్ధిగా ఉండాలని. శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ తెలిపారు.

# భక్తి పారవశ్యంతో శ్రీ పోచమ్మ తల్లికి బోనాలు

**అక్షర విజేత రాయికల్:**

తెలంగాణ రాష్ట్రం పోచమ్మతల్లి బోనాలకు ప్రతీక, ఈ పండుగకు చాలా విశిష్టత ఉన్నదన్నారు. ఆదివారం రోజునరాయికల్ పట్టణంలో ఆషాడమాసం సందర్భంగా పద్మశాలి కుల సంఘ ఆధ్వర్యంలోఅత్యంత భక్తి శ్రద్ధలతో పోచమ్మ తల్లికి బోనాల జాతర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కుల సంఘ నాయకులు మాట్లాడుతూ తెలంగాణరాష్ట్ర ప్రజలకు అమ్మవారిబోనాల పండగ అత్యంత ప్రీతికరమైనదని, తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో తరాల నుండి అవలంబిస్తున్న సాంప్రదాయమని తెలిపారు, మహిళలు భక్తిశ్రద్ధలతో నూతన మట్టికుండలో అమ్మవారికి నివేదించే పదార్థాలను వండి ఆ కుండ పైన జ్యోతిని వెలిగించి తలపై పెట్టుకుని డప్పు చప్పుల్లు, మంగళవాయిద్యాలు, భక్తి గీతాల భజనలతో పోతురాజుల (దావతోల్ల) కి విన్యాసాలులతో పోచమ్మ తల్లిని స్మరించుకుంటూ ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలను సమర్పించి, కోరిన కోరికలు తీర్చే ముగ్గురమ్మల మూలపుటమ్మ (అమ్మవారి) కి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తీర్థం ప్రసాదాలను స్వీకరించారు.శ్రీ పోచమ్మ తల్లిబోనాలను తలపై ఎత్తుకోవడం ద్వారా ఇండ్లల్లో ఆయురారోగ్యాలతో పాటు శుభఫలాలు సిద్ధిస్తాయని ఒక ప్రగాఢ విశ్వాసము. బోనాల కార్యక్రమంతో రాయికల్ పట్టణంలో ఒకపండుగవాతావరణంకనిపించింది. ఈ



కార్యక్రమంలో కుల సంఘ నాయకులు తాటిపాముల విశ్వనాథం, గాజింగిఅశోక్, వీరభత్తినిశంకర్, సామలసతీష్, మేకల రమేష్, సంఘ సభ్యులు, యువజన సంఘ సభ్యులు, బాధ్యులు మహిళలు, పిల్లలు, తదితరులుపాల్గొన్నారు.



# 2వ టౌన్ ఎస్సైగా ముజాహిద్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నగరంలోని 2వ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా ముజాహిద్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇది వరకు పని చేసిన ఎస్సై ఇమ్రాన్ బదిలీపై వెళ్లడంతో ఎస్సైగా ముజాహిద్ కు పోస్టింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై ముజాహిద్ మాట్లాడుతూ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు క%-%షి చేస్తానన్నారు. నూతన ఎస్సైకి పోలీస్ స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షాలు తెలిపారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**తెలంగాణ రాష్ట్ర జేఏసీ రజక సంఘం ఉపాధ్యక్షులు సీతాగారి లక్ష్మయ్య**

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల జనాభా లెక్కల ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర జేఏసీ రజక సంఘం ఉపాధ్యక్షులు సీతగారి లక్ష్మయ్య అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర జేఏసీ రజక సంఘం ఉపాధ్యక్షులు సీతగారి లక్ష్మయ్య మీడియాతో మాట్లాడుతూ, బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయంగా రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలను దృష్టిలో పెట్టుకొని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కేవలం రాజకీయంగా అవకాశం కల్పిస్తుందని, విద్య, ఉద్యోగాలు, రాజకీయంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఒకనాటి స్నేహాన్ని మధుర అనుభూతులను స్మరించుకుంటూ -పూర్వవిద్యార్థు అపూర్వసమ్మనం



**అక్షరవిజేత, రాయికల్ :**

28 ఏళ్ల క్రితం అంతా ఒకే బడిలోని ఒకే తరగతి లో చదువుకున్న విద్యార్థులు పెళ్లిళ్లు, ఉద్యోగాలు,కుటుంబ బాధ్యతల్లో ఎవరికి వారు ఇన్నాళ్లు కాలం గడిపారు.ఒక్కసారి ఆనాడు చదువుకున్న బాల్య స్నేహితులందర్నీ కలవాలన్నా పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి నాంది పలికింది.రాయికల్ పట్టణం బాలుర పాఠశాలలో 1996 -1997వ సం: పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులందరూ ఆదివారం మండలంలోని మూట పల్లి గ్రామంలో వేదికగ సమావేశం అయ్యారు.పాఠశాల దశలో చేసిన అల్లరి పనులు,ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు,ఎవరెవరు ఎక్కడ స్థిరపడ్డారన్న విషయాలు,ఇలా ఎన్నో అంశాలు ఇరవై ఎనిమిది సంవత్సరాల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు ఎంతో సంతోషంగా ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యార్థి దశలో జరిగిన సంఘటనల ను గుర్తుకు తెచ్చుకున్నారు.ఒకనాటి స్నేహాన్ని అప్పట్లో జరిగిన మధురానుభూతులను ఒక్కొక్కటిగా స్మరించుకుంటూ ఆనంద డోలికల్లో మునిగి పోయిన పూర్వ విద్యార్థులు ఇందుకు ఒక వేదికను ఏర్పాటు చేసుకుని చిన్న నాటి అనుభవాలు, విధ్యా భోదన చేసిన గురువులతో సాగిన సంఘటనలను గుర్తు చేసుకుంటూ ఆడుతూపాడుతూ కేరింతలు కొడుతూ సందడిగా గడిపారు.ఈ సమ్మేళనానికి దుబాయ్,ముంబై, హైదరాబాద్,కరీంనగర్,జగిత్యాల,కోరుట్ల,మెట్ పెల్లీ పరిసర ప్రాంతాల నుండి స్నేహితులు(విద్యార్థులు) అంతా తరలి వచ్చారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గుర్రం రత్నాకర్,చౌటుపల్లి మహేష్,మచ్చ శేఖర్,మండ రమేష్,రాచర్ల ఆంజనేయులు,చిలివేరి సురేష్,కడార్ల శ్రీనివాస్,సాంబారు శ్రీనివాస్,దేవరాజాం,పడాల రమేష్,సింగిడి రమేష్, బెజ్జంకి హరికృష్ణ,నరేందర్, జగన్, పోచయ్య, తిరుపతి రెడ్డి, దొంతి మధు, బైరి శ్రీనివాస్,పూరెల్లి శ్రీనివాస్, యాచమనేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఫల పుష్పాలంకరణకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**అక్షర విజేత, గణపురం:**

గణపురం మండల కేంద్రంలో ఉపాధ్యాయులు మహతి సాహితీ కవి చక్రవర్తి అవార్డు గ్రహీత కవి రచయిత దాసరి చంద్రమౌళి సుహాసిని ఉపాధ్యాయుల దంపతుల కుమార్తె వేదేష్ట శ్రయణ నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుక కు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ కట్టుకూరి శ్రీనివాస్,మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటే మియా, మాజీ జెడ్పిటిసి మోటపోతుల శంకర్ గౌడ్ , గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరంగంటి కృష్ణ, మాజీ అధ్యక్షుడుదూడపాకదుర్గయ్య,అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్,చింత నిప్పుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

**అక్షర విజేత : మోర్తాడ్ :**

హాస కొత్తూరు గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి ద్వారా మంజూరైన చెక్కులను ఆదివారం కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అబ్దుల్ కాసిఫ్ 23,000 రూపాయలు పెద్ది ప్రవళిక 24000 మోదిని సుజాత 18,500 కృష్ణ చైతన్య 18000 సుంకేట రుచిత 60000 గుండ జ్యోతి 26000రూపాయలు లబ్ధిదారులకు మంజ ఆయన చెక్కులను పంపిణీ చేశారు గ్రామ ప్రజల తరపున సునీల్ రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పడిగెల ప్రవీణ్ గ్రామ శాఖ అధ్యక్షులు రేవతి గంగాధర్ కాంగ్రెస్ నాయకులు గోపిడి లింగారెడ్డి కుందేటి శ్రీనివాస్ మోహన్ నాయక్ మోదిని శ్రీధర్ తోగిటి మోహన్ లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# నూతన కల్వర్టును ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**అక్షర విజేత పటాన్చెరు**

తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పాటి గ్రామ పరిధిలోగల మరనాత హీలింగ్ టెంపుల్ చర్చి సమీపంలో 50 లక్షల రూపాయల అంచిన వ్యయంతో నిర్మించిన నూతన కల్వర్టును ఆదివారం ఉదయం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ప్రతి ఒక్కరి మతాన్ని గౌరవిస్తూ.. నియోజకవర్గంలో పరమత సహనాన్ని పెంపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి, చర్చి నిర్వాహకులు భాస్కరరావు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



# నూతన కాలనీలకు మిషన్ భగీరథ మంచినీరు

## .ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి





**అక్షర విజేత పటాన్చెరువు**

అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలకు సైతం ఇంటింటికి రక్షిత మంచినీరు అందించేందుకు కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని నవ్య కాలనీలో మిషన్ భగీరథ ద్వారా ఏర్పాటు చేసిన ఇంటింటికి మంచినీటి నల్ల కనెక్షన్లను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అమీన్పూర్ అంటేనే మంచినీటి కొరతకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచేదని.. గత దశాబ్ద కాలంగా ప్రణాళిక బద్ధంగా నూతన రిజర్వాయర్లు నిర్మిస్తూ ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందిస్తున్నామని తెలిపారు. త్వరలోనే బంధం కొమ్ము రిజర్వాయర్ సైతం ప్రారంభిస్తామని తెలిపారు. మంచినీటి కొరత ఏర్పడకుండా ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, హెచ్ఎమ్డబ్ల్యూఎస్ డీజీఎం చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ బోనాల చరిత్రలో తొలిసారి పంచభూతాలతో ప్రత్యేక బోనం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**

బోనాల జాతర సందర్భంగా అమ్మవారికి పంచ భూతాలతో బోనం సమర్పించి అమ్మ వారి అనుగ్రహానికి పాత్రులయ్యారు భక్తులు. ఆదివారం సికింద్రాబాద్ లో ని రెజిమెంటల్ బజార్ లోని శ్రీ గండి మైసమ్మ దేవాలయంలో బోనాల వేడుకలు వైభవంగా కొనసాగాయి. కొరియోగ్రాఫర్ శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండుగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రకృతిని కాపాడే విధంగా పంచభూతాలతో బోనాలు నిర్వహించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భక్తులు అమ్మవారికి ఇష్టమైన పిండివంటలను సమర్పించిన భక్తులు అనుగ్రహానికి పాత్రులు కాగా గాలి, నీరు, అగ్ని, భూమితో సహజ సిద్ధమైన బోనాన్ని తయారు చేసి అమ్మవారికి ప్రతిష్టించారు. ఒకవైపు ప్రకృతిని కాపాడుతూనే మరొకవైపు అమ్మవారికి ఇష్టమైన బోనాలు నిర్వహించే భాగ్యం తమ కు కలుగడం సంతోషం గా ఉందని స్పష్టం చేశారు. అసలైన బోనాల పండుగ అంటే ఇదే అంటూ భక్తులకు తెలియజేశారు. ఇలా బోనాలు చేయడం తెలంగాణ బోనాల వేడుకల్లో ఇదే తొలిసారి కావడం విశేషం.ఈ బోనాల వేడుకల్లో కొరియోగ్రాఫర్ శ్రీకాంత్ గౌడ్ వారి బంధువులు తదితరులు పాల్గొన్నారు.



# ఊర పండుగ అమ్మవార్ల విగ్రహాల ఊరేగింపులో పాల్గొన్నఎమ్మెల్యే ధన్ పాల్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

సర్వ సమాజ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఊర పండుగ అమ్మవార్ల విగ్రహాల ఊరేగింపు ఖిల్లా నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 90 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఇందూర్ ఊర పండుగకు ఎంతో ఘనమైన చరిత్ర ఉందన్నారు. గతంలో, ప్రజలు గత్తర, మచూచి వంటి వ్యాధులతో బాధపడినప్పుడు, అమ్మవార్లను శాంతింపచేయడానికి ఈ ఊర పండుగ నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా "ఇది కులాల మధ్య తేడా లేకుండా, అన్ని వర్గాల ప్రజలు కలిసిగట్టుగా నిర్వహించడం హిందువుల ఐక్యతకు నిదర్శనమన్నారు. భవిష్యత్తులో కూడా ఈ ఐక్యమత్యాన్ని కొనసాగిస్తూ,హిందువులందరు మన పండుగలను ఘనంగా నిర్వహించు కోవాలని అని సూచించారు.ఆషాడ మాసంలో వచ్చే ఈ పండుగ రైతులకు అనుకూల వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండేల అమ్మ ఆశీర్వాదం ఇందూర్ ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.

# దొనకల్ లో సీఎంఆర్ఎఫ్ చెక్కల పంపిణి

**అక్షర విజేత, మోర్తాడ్ :**

మోర్తాడ్ మండలంలోని దొనకల్ గ్రామంలో సీఎంఆర్ఎఫ్ మంజూరైన లబ్ధిదారులకు ఆదివారం గ్రామ కాంగ్రెస్ నాయకులు చెక్కులను పంపిణీ చేశారు. మంజూరైన లబ్ధిదారులకు కంది రాజమణి 16000 రూపాయలు గడ్డం లత 28000రూపాయలు భూమటి సంగీత 22500 రూపాయలు చెక్కులను అందజేశారు సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను రావడానికి సహకరించిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కు గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు గడ్డం అనిల్ కార్యకర్తలు చింతకింది రవి బొట్టుబాస మల్లికార్జున యాదవ్ బాస మహేందర్ యాదవ్ కల్లెం రవి తదితరులు పాల్గొన్నారు.



# ఊర పండుగ శోభయాత్ర బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన సీపీ సాయిచైతన్య






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నగరంలో నిర్వహిస్తున్న ఊర పండుగ శోభయాత్రను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదివారం పర్యవేక్షించారు. ఊర పండుగ శోభయాత్ర రఘునాథ ఆలయం ఖిల్లా చౌరస్తా నుండి ప్రారంభమై వివేకానంద చౌరస్తా , లక్ష్మీ మెడికల్, గాజుల్పేట్ , పెద్ద బజార్ , గోల్ హనుమాన్, పులాంగ్ చౌరస్తా, ఆర్య నగర్ , వినాయక నగర్ , దుబ్బ తదితర ప్రాంతాలలో మీదుగా వెళ్లగా బందోబస్తు ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సీపీ సాయిచైతన్య మాట్లాడుతూ నిజామాబాద్ ప్రజలందరికీ ఊర పండగ శు భాకాంక్షలు తెలిపారు. ఈ ఊర పండగ శోభాయాత్ర ప్రారంభం నుండి చివరి వరకు పటిష్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి బందోబస్తు ఏర్పాట్లను



పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ప్రత్యేకంగా సరి తీసుకుని వెళ్ళేటటువంటి ప్రత్యేక ప్రాంతాలలో చుట్టుముట్టు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, రూట్ మ్యాప్ ప్రకారంగా శోభయాత్ర నిర్వాహకులు, ప్రజలు పోలీస్ బందోబస్తుకు పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఈ శోభయాత్రలో నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకటరెడ్డి , ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, సిఐలు , ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# కొలను ఒడ్డున.. వేడి సెగలు

## హీట్ పుట్టిస్తున్న సుప్రీతనాయుడు

యంగ్ బ్యూటీ సుప్రీత సోషల్ మీడియాలో హల్‌చల్ అవుతోంది. వరుస ఫొటో షూట్ల ఫొటోలను పోస్టు చేస్తూ మంటలు పుట్టిస్తోంది. తాజాగా పంచుకున్న పిక్స్ తో సుప్రీత నాయుడు కుర్రాళ్ల మతులు పోగొట్టింది. సుప్రీత షేర్ చేసిన ఫొటోలు వైరల్ అయ్యాయి. బికినీ వేర్ లో అందాలను ప్రదర్శించింది. అలాగే, హస్కీ లుక్స్ లో ఫోజులిస్తూ గుండెల్లో గంటలు మోగించింది. మొత్తానికి సుప్రీత నెటిజన్ల చూపు తిప్పుకోకుండా చేసింది. తెలుగు చిత్రాల్లో ఆఫర్లు అందుకోవడం కోసం ఇలా రెచ్చిపోతోందని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. డిజిటల్ ప్లాట్ ఫామ్స్ నుంచి కూడా ఆఫర్లు వస్తున్నట్లు తెలుస్తోంది.



# సెంటిమెంట్ ఇష్యూ

## జానకి పేరులో మార్పులు

- మార్పులు చేయాలని సూచించిన హైకోర్టు
- కేంద్ర మంత్రి మూవీకి సెన్సార్ మోక్షం

కేంద్ర మంత్రి, మలయాళ ప్రముఖ నటుడు సురేష్ గోపీ, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన సినిమా జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ. ఈ సినిమా లో అత్యాచారానికి, లైంగిక వేధింపులకు గురైన జానకి పాత్రలో అనుపమ నటించారు. సీతాదేవికి మరొక పేరైన జానకిని ప్రధాన పాత్రధారికి పెట్టడం, ఆ పాత్ర లైంగిక వేధింపులకు గురవడం హిందువుల మనోభావాలను దెబ్బతీస్తుందని ఈ సినిమాకు సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేస్తూ 96 కట్స్ చేయాలని సూచించిన సంగతి తెలిసిందే. సెన్సార్ బోర్డు చెప్పిన విషయం విని అసహనం వ్యక్తం చేసిన చిత్ర యూనిట్ దాన్ని వ్యతిరేకిస్తూ కేరళ హైకోర్టుకు వెళ్లారు. దీంతో ఇప్పుడు సెన్సార్ బోర్డు ఈ విషయంలో వెనక్కి తగ్గింది. ఈ సినిమాకు ముందుగా చెప్పిన 96 కట్స్ వద్దని కేవలం రెండు మార్పులు చేయాలని సూచించింది. ఈ మేరకు సెన్సార్ బోర్డు తరపున లాయర్ కోర్టులో తన వాదనను వినిపించారు. మూవీ టైటిల్ విషయంలో చిన్న మార్పు చేసి జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళకు బదులు సినిమాలోని హీరోయిన్ పేరుకు అనుగుణంగా వి జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ లేదా జానకి వి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ గా మార్చమని కోరారు. దాంతో పాటూ మూవీలోని ఓ కోర్టు సీన్ లో హీరోయిన్ పేరును మ్యూట్ చేయమని కూడా కోరారు. అలా చేయకపోతే ఫ్యూచర్ లో ఇదే తరహా సన్నివేశాలు వచ్చే ఛాన్సుందని, అది కొన్ని మతాల వారి సెంటిమెంట్స్ కు ఇబ్బంది కలిగిస్తుందని తెలిపారు.



# బికినీలో.. బోల్డ్ షో!

## పరేషాన్ చేస్తున్న ప్రగ్యా

అఖండ బ్యూటీ ప్రగ్యా జైశ్వాల్ వరుస ఫొటోషూట్లు ఇంటర్నెట్‌ని షేక్ చేస్తోంది. టాలీవుడ్ టు బాలీవుడ్ బోల్డెస్ట్ అందగత్తెల్లో ప్రగ్యా పేరు ముందు వరుసలో ఉంది. ఈ భామ నిరంతర బికినీ షోలు ఎల్లప్పుడూ ఇంటర్నెట్ లో డిబేట్ కి తెర తీస్తూనే ఉన్నాయి. తనదైన అందం, ఆకర్షణతో చెలరేగే ఈ బ్యూటీ ఈసారి కూడా తగ్గేదే లే!! అంటూ చెలరేగిపోయింది. తాజాగా ప్రగ్యా వైట్ అండ్ వైట్ బికినీలో ఒంపు సొంపుల్ని ప్రదర్శించిన తీరుకు కుర్రకారు మతి చెడింది. టోన్డ్ బాడీ, టోన్డ్ లెగ్స్, అందమైన ఎక్స్ ప్రెషన్స్ తో ప్రగ్యా గుండెల్లో గుబులు పెంచింది. అందమైన వైట్ మోనోకినీ ధరించి, దానిపైన కవరింగ్ కోట్ తో ప్రగ్యా రసగుళికను తలపించింది. ప్రస్తుతం ఈ యూనిక్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. సూపర్‌హిట్ కాంబోలో మరో సినిమా కెరీర్ మ్యాటర్ కి వస్తే.. ప్రగ్యా ప్రస్తుతం వరుస చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. టాలీవుడ్ లో అఖండ 2, టైసన్ నాయుడు లాంటి క్రేజీ చిత్రాల్లో నటిస్తోంది. ఈ రెండూ తనకు కెరీర్ పరంగా ప్లస్ అవుతాయని నమ్ముతోంది. ప్రస్తుతం ముంబై టు హైదరాబాద్ ప్రయాణిస్తున్న ప్రగ్యా మునుముందు తెలుగు హిందీలో వెబ్ సిరీస్ లలోను నటించేందుకు సిద్ధమవుతోందని సమాచారం.

# కలిసిరాని కాలం

## పూజా హెగ్డేకు బ్యాడ్ డేస్

ఒకప్పుడు వరుస విజయాలతో సౌత్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్‌గా వెలుగొందిన పూజా హెగ్డేకు ఈమధ్య కాలం కలిసి రావడం లేదు. వరుస ఫ్లాపుల కారణంగా ఆమె కెరీర్ కాస్త నెమ్మదించింది. ఈ ప్రభావం తాజాగా ఆమెకు దక్కాల్సిన ఓ క్రేజీ ఆఫర్‌పై పడింది. కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ సరసన నటించే అవకాశాన్ని పూజా హెగ్డే కోల్పోయింది. ఆమె స్థానంలో ప్రస్తుతం మంచి ఫామ్‌లో ఉన్న మలయాళ బ్యూటీ మమితా బైజును ఎంపిక చేసినట్లు సమాచారం. సినీ పరిశ్రమలో విజయాలు, అపజయాలు కెరీర్‌ను ఎంతగా ప్రభావితం చేస్తాయో చెప్పడానికి ఈ ఘటనే నిదర్శనం. గతంలో పూజా హెగ్డే దక్షిణాదితో పాటు బాలీవుడ్‌లోనూ స్టార్ హీరోయిన్‌గా భారీ రెమ్యునరేషన్ అందుకున్నారు. అయితే 'రాధే శ్యామ్', 'బీస్ట్', 'ఆచార్య' నుంచి ఇటీవల వచ్చిన 'రెట్రో' వరకు ఆమె నటించిన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచాయి. దీంతో ఆమె క్రేజ్ కొంతమేర తగ్గింది. ఈ నేపథ్యంలోనే ధనుష్ హీరోగా దర్శకుడు విగ్నేష్ రాజా తెరకెక్కించనున్న కొత్త సినిమా కోసం మొదట పూజా హెగ్డేని అనుకున్నారు. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ఆమెను పక్కనపెట్టి, 'ప్రేమలు' సినిమాతో సెన్సేషన్ అయిన మమితా బైజును ఫైనల్ చేశారని కోలీవుడ్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే మమితా.. దళపతి విజయ్, సూర్య వంటి స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇప్పుడు ధనుష్ సినిమాలో ఛాన్స్ రావడంతో ఆమె కెరీర్ దూసుకుపోవడం ఖాయమని విశ్లేషకులు అంటున్నారు.





# సాక్షి మాలిక్ కిర్రాక్ ఫోజు!

## కుర్రకారుకు స్పెషల్ ట్రీట్

మ్యూజిక్ వీడియోలు, మోడలింగ్ అసైన్ మెంట్స్ తో పాపులారిటీ పెంచుకుంది ముంబై బ్యూటీ సాక్షి మాలిక్. ఫిట్‌నెస్ వీడియోలతోను ఇన్‌స్టాలో ఫాలోయింగ్ పెంచుకుంది. ఈ బ్యూటీ కార్తీక్ ఆర్యన్ నటించిన సోను కే టిటు కి స్వీటీ'లో 'బోమ్ డిగ్గ డిగ్గ... పాటలో మెరుపులు మెరిపించింది. సాక్షి ఫ్యాషన్ అప్పియరెన్స్ ఇప్పటికీ యూట్యూబ్ లో కుర్రకారుకు స్పెషల్ ట్రీట్ అనడంలో సందేహం లేదు. సాక్షి సోషల్ మీడియాల్లోను స్పీడ్ గా ఉంది. ఇన్ స్టాలో లక్షల్లో ఫాలోవర్స్ ని సంపాదించిన ఈ బ్యూటీ నిరంతర ఫోటోషూట్లతో వేడి పెంచుతోంది. తాజాగా సాక్షి బికినీలో స్పెషల్ ఫోటోషూట్‌ని షేర్ చేసింది. ఈ ఫోటోలలో రకరకాల భంగిమల్లో సాక్షి ఇచ్చిన ట్రీట్ యువతరం హృదయాలను దోచుకుంది.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com